ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త



బుధవారం 11, జూన్ 2025 | 16 పేజీలు



## ఇండస్ట్రియల్ పార్కులో కుంభకోణం

మొక్కల పేరుతో ఇంజినీరు కాంట్రాక్టర్ లక్షల మింగేశారు

ఎండిపోయిన మొక్కలు తూతూ మంత్రంగా పనులు

16వ పేజీలో...



# ప్రభుత్వ భూముల్ని తాకట్టు పెట్టాలా?

- ఏజన్సీలోనూ పేట్రేగిపోవాలా
- ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల పంట పండించాలా
- రూ.లక్షలు దండుకోవాలా
- చట్టాలకు నిలువునా నిప్పెట్టేయాలా
- పేదోళ్ళ ఉసురుకొట్టుకుని పోవాలా
- కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్‌ని సంప్రదించండి
- తలలు తీసి తలలు అతికించేస్తారు
- పై అధికారులకూ వాటాలు

**తాకట్టు కాదు గిఫ్ట్‌లే చేసేయాలా**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు పతాక స్థాయికి చేరుతున్నాయి. "రిజిస్ట్రేషన్ ఏక్ట్-ప్రాపర్టీ ట్రాన్స్‌ఫర్ ఏక్ట్" ల్లో పొందుపరచిన నిబంధనలకు నిలువునా పాతరేసి మరీ సర్కారీ భూముల్ని కొన్ని ప్రైవేటు సంస్థలకు తాకట్టు పెట్టేస్తున్నారు. అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లో ఈ కార్యాలయ అక్రమాలు పేట్రేగిపోతున్నాయి. అడ్డు అదుపూ లేదు. ఏజన్సీ భూముల్ని సయితం "పార్టేషన్" చేసిపారేస్తున్నారు. తొలిదశలో ఇళ్ళు లోగిళ్ళ బహుకరణ లేదా కుటుంబ భాగస్వామ్యం. ఆపై ప్రైవేటు ఫైనాన్షియర్లకు మార్టిగేజ్ పేరుతో ధారాధత్తం. కడుపేదల ఆర్థిక అత్యవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు దళారీలు-కొందరు డాక్యుమెంట్ రైటర్లు స్వైరవిహారం చేస్తున్నారు.

# అవి "నీతి" పారుదల



చర్ల-ప్రభాతవార్త

- ఎన్‌జిటి ఆదేశాల ధిక్కరణ
- సీతమ్మబ్యారేజ్‌లో ఇసుక తవ్వకాలకు పచ్చజెండా
- జిల్లా కలెక్టర్‌ని బురిడీ కొట్టించారా
- రూ.వేల కోట్ల అవినీతికి రాజబాట
- ట్రిబ్యునల్లో పౌరసంఘాల ఫిర్యాదు






## క్లినికల్ శిక్షణ కోసం 21లోగా దరఖాస్తు చేసుకోవాలి






# ప్రభుత్వ భూముల్ని తాకట్టు పెట్టాలా ?

## (మొదటి పేజీ తరువాయి..)

రిజిస్ట్రేషన్ అథారిటీ వీళ్ళ అడుగులకు మడుగులొత్తుతున్నది. చెప్పుకోడానికి ఈ ప్రక్రియ ఏదో ఆషామాషీగా అనిపిస్తున్నప్పటికీ దీని వెనక రూ.లక్షలు చేతులుమారుతున్నాయి. ఇదో పెద్ద కుంభకోణం. అంతే కాదు ఇందాక చెప్పినట్లు నిరుపేదల జీవితాలతో చెలగాటమాడటం. వారి ఆర్థిక అవసరాల కారణంగా లోకువచేసి ఆ కుటుంబాలను నడివీధిపాల్జేయడం.

### తాకట్టు పెట్టే అధికారం సబ్‌రిజిస్ట్రార్‌కి లేదు

ఈ రెండు మండలాల పరిధిలో అనేకమంది నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో ఏదో వారి స్థోమతకు తగ్గట్లుగా ఇళ్ళు కట్టుకుని బతుకుతారని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కొందరు దళారీలు వీరికి "రుణాల ఎర" చూపి అప్పుల కొలిమిలో దింపేస్తున్నారు. సాధారణంగా ఈ ఇళ్ళకు ఏవిధమైన పట్టాసర్టిఫికెట్లు ఉండవు. కేవలం గ్రామ పంచాయతీలు జారీచేసే ఇంటిపన్ను రశీదులతోనే కాలక్షేపం. ఇలాటి తరగతులవారిపై మధ్యవర్తులు కన్నేసి ఇళ్ళమీద రుణాలిప్పిస్తామని, అతి తక్కువ వడ్డీ అంటూ నమ్మబలికి రంగంలోకి దింపుతున్నట్లు ఇంతకుముందే పలుమార్లు చెప్పడం జరిగింది. ఏదో ఒక మొదటి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ఉండాలి కాబట్టి యజమానిపై ఉన్న ఇంటిపన్ను రశీదు ఆధారంతో దాన్ని అదే కుటుంబంలోని మరో రక్త సంబంధీకుల పేరుమీద "గిఫ్ట్" చేయడం, ఇప్పుడు ఇక్కడ ఒక డాక్యుమెంట్ క్రియేట్ అవ్వగానే దాన్ని "ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలకు" నేరుగా సబ్‌రిజిస్ట్రారే "మార్టిగేజ్" చేసిపారేయడం నిత్యకృత్యమైంది. ఐతే "సర్కారీ భూముల్ని" ఇలా మార్టిగేజ్ చేసే అధికారం సబ్‌రిజిస్ట్రార్‌లకు లేదు. "రూల్ 243-సెక్షన్ 22ఎ-రిజిస్ట్రేషన్ ఏక్ట్-1908" అలానే ఇండియన్ ప్రాపర్టీ ట్రాన్స్‌ఫర్ ఏక్ట్-1882 లోని సెక్షన్ 54-55" లు చెబుతున్నది స్పష్టంగా ఇదే. తనఖాచేసే వారికి అసలు టైటిల్ లేకుండా దాన్ని తనఖా పెట్టుకునే వారికి ఆ యాజమాన్య హక్కు సంక్రమించదు. ఇప్పుడేదైతే మార్టిగేజ్ చేస్తున్నారో అవేవీ ప్రైవేటు భూములు కావు. పక్కాగా ప్రభుత్వ ఆస్థులు. ఒకవేళ ఏదేని ప్రత్యేక సందర్భాల్లో నేరుగా ప్రభుత్వాలే ఈ భూముల్నికనుక ఏదేని వ్యక్తులకు వ్యవస్థలకు భారీ ప్రాజెక్టుల కోసం కేటాయిస్తేకనుక, దానికో ప్రాసెస్ ఉంటుంది. అలాటివాటిని మార్టిగేజ్ చేసుకునే వీలుంటుంది. అదీ..కమీషనర్ అండ్ ఇన్‌స్పెక్టర్‌జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ తెలంగాణా స్థాయిలో పరిశీలనలు ఆపైన మాత్రమే అనుమతులు ఇస్తే తప్ప సబ్‌రిజిస్ట్రార్ సర్కారీ భూమిని తనఖా పెట్టేయకూడదు. ఇన్ని నిబంధనలున్నాయి. ఇవేమీ ఆ అధికారికి తెలియనివి కావు. కానీ యదేచ్ఛగా అక్రమాలు కొనసాగిస్తున్నారు. ఏజన్సీలో కూడా పార్టేషన్లు చేసిపారేస్తున్నారు. నిజానికి ట్రైబల్ ఏరియాలో పట్టాభూములకు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. కానీ ఈ షెడ్యూల్డ్ ప్రాంతంలోని ప్రభుత్వ భూములను కూడా పార్టేషన్ చేయడం విడ్డూరం. ఒక గిఫ్ట్‌కి-మార్టిగేజ్ కి కనిష్ఠంగా ఆ నిరుపేదలనుంచి రూ.లక్ష దాకా వసూల్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కొత్తగూడెం కార్యాలయంలో నిత్యం ఇలాంటి అక్రమాలు బోలెడు నమోదవుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. గ్రామ గ్రామానా దీనికోసం కొత్తగా ఏజన్సీలు పుట్టుకొచ్చాయి. ఈశాఖ ఉన్నతాధికారులకు విషయాలన్నీ తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. అక్కడికీ వాటాలు చేరుతున్నాయనే వార్తల్లో నిజమెంతో తెలియదు గానీ, వారి ప్రవర్తన మాత్రం అనుమానాలకు ఊతమిస్తున్నది.

### ఫైనాన్స్ సంస్థలకే నష్టం

ఏదో బండి నడుస్తున్నది కదా.,పేదలు తాము తీసుకున్న రుణానికి కట్టుబడి ప్రతిష్ఠకోసం భారమైనా నెలవారీ కిస్తీలు కడుతున్నారనే సాకుతో ప్రభుత్వ భూముల్ని ఆయా ఫైనాన్స్ కంపెనీలు తాకట్టు పెట్టుకుంటున్నాయి. కానీ ఈ రుణాలు వారికి పెనుభారమై కొందరు రుణగ్రహీతలు తిరుగుబాటు బావుటా ఎగురవేస్తున్నారు. కొన్నాళ్ళు నెలవారీ కిస్తీలు కట్టాక ఆపేయడం మొదలైంది. మరి ఇదే పెద్ద విప్లవమైపోతే రుణాల రికవరీలు ఆ సంస్థలకు ఏవిధంగా సమకూరుతాయో చూసుకోవాలి. ఎందుకంటే అప్పులు తీసుకున్న పేదలు ఎగ్గొడితే వాళ్ళ ఇళ్ళను జప్తుచేసి వేలం వేస్తేతప్ప మరో మార్గం వీళ్ళకి లేదు. ఒకవేళ నిజంగా అలాటి పరిస్థితే వస్తే ఆ ప్రభుత్వ భూముల్లో నిర్మించిన ఇళ్ళను స్వాధీనపరచుకునే అధికారం ఫైనాన్స్ సంస్థలకు ఎలా సంక్రమిస్తుంది. ఏవిధంగా వేలం వేస్తారు వేసినా ఎవరొచ్చి ఈ ఇళ్ళు కొంటారు. ఇన్నిలక్షల అప్పులిచ్చిన ఆ ఫైనాన్స్ సంస్థలు నష్టపోవాల్సిందేనా. దీనికి పరిష్కారం ఏమిటి. సబ్‌రిజిస్ట్రార్లు బాధ్యత వహిస్తారా. ఇవన్నీ జవాబుల్లేని ప్రశ్నలుగానే మిగిలిపోయే ప్రమాదముంది. అంతే కాదు వ్యవస్థ చిన్నాభిన్నమయ్యే ప్రమాదమూ లేకపోలేదు.



# క్లినికల్ శిక్షణ కోసం 21లోగా దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

ఖమ్మం విద్యా విభాగం జూన్ 10, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి, జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 21లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి కృషి

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

*జ్యూన్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మంగళవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న రోగుల సహాయకుల భవనం, బ్లడ్ బ్యాంక్ ప్రధాన గేట్ పక్కన ఉన్న ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ప్రసూతి ఆసుపత్రిలో ఓపి సేవలను, స్కానింగ్ రూమ్, ప్రసవానంతర వార్డు లను పరిశీలించారు. ప్రసవానంతర వార్డు లోని బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలోని సెమినార్ హాల్ లో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న పేషంట్ బెడ్ల సంఖ్య, రోజుకు ఓపీ సేవలకు వస్తున్న వారి సంఖ్య, ఇప్పుడున్న వసతులు, వైద్యులు, సిబ్బంది, ఆసుపత్రి నిర్వహణకు వస్తున్న బడ్జెట్, తదితర వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ్మ ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రసూతి ఆస్పత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతల సంఖ్య ఎక్కువగా ఉంటున్నందున ఆస్పత్రి నిర్వహణ బాగుండాలని అన్నారు. ఆసుపత్రిలో తాగునీరు , పారిశుధ్య నిర్వహణ బాగుండాలన్నారు. ఆస్పత్రిలో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు వైద్య సేవలు అందించే విధంగా ఒక పాథాలజిస్ట్ అందుబాటులో ఉండే విధంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. నియోనాటల్ విభాగం ఉన్నందున అందుకు సరిపోను మందులు, వైద్య ఉపకరణాలు ఉండాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు తమకు అందించినట్లయితే ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఆసుపత్రిలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఔషధాలు పంపిణీకి సంబంధించి సెంట్రల్ డ్రగ్ స్టోర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వ్యాసెక్టమి శిబిరాలను నిర్వహించాలని ,



అలాగే డాక్టర్లకు డబుల్ పంక్చర్ లాప్రోస్కోపీ సంబంధించిన శిక్షణ అందించాలని వైద్య అధికారులకు సూచించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి, వసతులు కల్పనకు తగిన ప్రతిపాదనలు వైద్యాధికారులు అందజేయాలని అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రి బెడ్ల సంఖ్య, భర్తీ చేయాల్సిన వైద్యులు, సిబ్బంది సంఖ్య, ఇతర వసతులను కల్పించేందుకు సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం కేటాయించే నిధులను అవసరమైన ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కు వినియోగించాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి ప్రసూతి, వైద్య సేవలు నిమిత్తం ఎక్కువ మంది వచ్చే విధంగా కృషి చేయాలని ఆస్పత్రి వైద్యాధికారులకు సూచించారు. సాధారణ ప్రసవాలు అయ్యేవిధంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా ప్రసూతి సేవలు పొందేవిధంగా వైద్యాధికారులు కృషి చేయాలన్నారు. ఆసుపత్రి బడ్జెట్, అభివృద్ధి, మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులతో ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ చర్చించి పలు సలహాలు, సూచనలు చేశారు. సమీక్షా సమావేశం అనంతరం మీడియాతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, వసతులు, బడ్జెట్, వైద్యులు సిబ్బంది, తదితర అంశాలను సమీక్షా సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఆసుపత్రి కి కావాల్సిన మౌలిక వసతుల గురించి ప్రతిపాదనలు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. వారం పదిరోజుల్లోవైద్య ఆరోగ్య శాఖ మంత్రి రానున్నారని అన్నారు. ఆసుపత్రి కి సంబంధించిన వివరాలతో ఎమ్మెల్యే లతో కలిసి ముందుగా వైద్య ఆరోగ్య మంత్రి ని, ఆ తదుపరి సీఎం దృష్టి కి తీసుకెళ్లి ఆసుపత్రి అభివృద్ధి కి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం 2009లో జరిగిందని, ఇప్పుడు 16 ఏళ్ల తరువాత మళ్ళీ అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామనడానికి ఇదొక నిదర్శనం అని అన్నారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాల ఫలితాలను త్వరలోనే చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లక్ష్మీ ్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, కెఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు, అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 13న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ

## ఫెడరేషన్ ప్రతినిధి బృందం సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

*జూన్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఈనెల 13న బాలసంద్రంలోని వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరగబోయే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) మహాసభను విజయవంతం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్షులు టీవీ.రాజు కోరారు.టిడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధి బృందం సమక్షంలో మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షి ంచారు. జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందని తెలిపారు. మహాసభకు తప్పకుండా హాజరవుతానని తెలిపారు. మహాసభకు ఫెడరేషన్ సభ్యులు కదిలి రాండిఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు పిలుపు ఈనెల 13న జరిగే ఫెడరేషన్ జిల్లా తృతీయ మహాసభకు ఫెడరేషన్ సభ్యులందరూ తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు పిలుపునిచ్చారు. హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఈ మహాసభ జరుగుతున్నట్లు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు రాష్ట్ర నాయకులు హాజర వుతు న్నట్లు తెలిపారు. ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన చేయను న్నామన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగేలా ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫెడరేషన్ నాయకులు అంతడుపుల శ్రీనివాస్, దామెర రాజేందర్, గిరెడ్డి అనిల్ రెడ్డి, దామెర వెంకటేష్, తోటకూర రామ్ దాస్, కొండ్రు దయాకర్, ఎం.శంకర్, ఎండీ భాష, ఈర్ల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

## - ఘటనా స్థలాన్ని పరిశీలించిన కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్

చంద్రుగొండ ప్రభాతవార్త :

చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న వృద్ధురాలు బండి రాధమ్మ మెడలో బంగారు గొలుసు చోరీకి గురైన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది . పోలీసులు బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బెండలపాడు గ్రామంలో వృద్ధ దంపతులు బండి జోగయ్య, రాధమ్మ, ఇంటి ఆవరణలో రేకుల షెడ్డులో నిద్రిస్తుండగా మంగళవారం ఒంటిగంట సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి రాధమ్మ మెడలోని సుమారు నాలుగు తులాల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని వెళ్ళాడు. వృద్ధ దంపతులు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారంతా వచ్చి చూశారు. విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలాన్ని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి,



స్థానిక ఎస్సై శివరామకృష్ణ, సందర్శించి విచారణ చేపట్టారు గ్రామంలో అనుమానస్పదంగా సంచరించే వ్యక్తుల వివరాలను తెలియజేయాలని డిఎస్పి గ్రామస్తులను కోరారు. అపహరణకు గురైన బంగారు గొలుసు విలువ సుమారు రూ నాలుగు లక్షల ఉంటుందని బాధితురాలు తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ శివరామకృష్ణ తెలిపారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 98 మందికి జరిమానా

కొత్తగూడెం లీగల్, జూన్ 10 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 98 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు మంగళవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ తుంగ రాకేష్, జి . విజయ ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా ఇద్దరిని (2) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించగా చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా పది మంది (10) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా, అట్టి జర్మానాలు చెల్లించారు. టూ టౌన్ ఎస్ హెచ్ ఓ ప్రతాప్ వాహన తనిఖీ చేయుచుండగా (5) ఐదుగురిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగి వాహనం నడుపుతున్నట్టుగా రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా వారు నేర అంగీకరించి జరిమానా చెల్లించారు. కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్ . ఐ. పురుషోత్తం, తమ బృందంతో వాహన తనిఖీ చేస్తూండగా పదిహేను (15) మందిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షంచగా మద్యం త్రాగి వాహనము నడిపినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించి, జరిమానా చెల్లించారు. లక్ష్మీదేవి పల్లి ఎస్హెచ్ఓ జి.రమణారెడ్డి తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా 12 మందిని పరీక్షించగా బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినారని రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరం ఒప్పుకొని జరిమానా చెల్లించారు. సుజాతనగర్ పరిధిలో ఎస్హెచ్ఓ జి.రమాదేవి తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా పద్నాలుగు (14) మంది ని బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం సేవించినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరమును అంగీకరించి, జరిమానా లు చెల్లించారు. పాల్వంచ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ తమ సిబ్బందితో వాహన తనిఖీ చేయుచుండగా 15 మంది వాహనంలను ఆపి వారిని బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షించగా చంద్రుగొండ ఎస్ హెచ్ ఓ పి. శివరామకృష్ణ వారి బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా 20 మంది వాహనదారులు బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినట్లు రుజువైనది వెంటనే కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరం ఒప్పుకొని మేజిస్ట్రేట్ ముందు జరిమానా చెల్లించారు.మద్యం సేవించినట్లు రుజువైనది. వెంటనే కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరం ఒప్పుకుని జరిమానా చెల్లించారు. చుంచుపల్లి ఎస్ హెచ్ ఓ జి. రవికుమార్ తమ వాహన తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా ఐదుగురు (5) వ్యక్తులను బీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినట్లు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా వారు నేరం ఒప్పుకొని మేస్ట్రిట్ ముందు జరిమానా చెల్లించారు.

# ఈ నెల 26న సీపీఐ మహాసభలు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :

ఈ నెల 26న నిర్వహించనున్న సీపీఐ మణుగూరు మండల, పట్టణ మహాసభలకు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని మహిళాసమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్‌లు అన్నారు.



మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని విఠల్‌రావునగర్ గ్రామంలో సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతంలో సీపీఐ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని, ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుదున్నారు. ఈ సమావేశంలో ఐతనబోయిన వెంకన్న, రావుల రాములు, బొజ్జా సదానందం, రాజయ్య, లక్ష్మయ్య, నర్సయ్య, వెంకన్న, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదింటి వరం

## - అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్

పినపాక ప్రభాతవార్త జూన్ 10 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవాళ్ల సొంతింటి కలను నెరవేర్చే నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో మంజూరైన ఇండ్ల లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ అన్నారు. మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్ట్ గ్రామం అయిన భూపాలపట్నం గ్రామంలో వివిధ స్థాయిలలో నిర్మించబడుతున్న ఇందిరమ్మ ఇండ్లను హౌసింగ్ పీడీ శంకర్ తో కలిసి స్వయంగా పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి త్వరితగతిన ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ నిబంధనల మేరకు 400 చ.అడుగులకు తగ్గకుండా 600 చ.అడుగులకు పెరగకుండా నిర్మాణం చేపట్టాలన్నారు. మంజూరు పత్రాలు అందుకుని కట్టుకోవడానికి సిద్ధంగా వున్న లబ్దిదారులు నిర్మాణం చేపట్టే ముందు పంచాయతీ కార్యదర్శి కి , హౌసింగ్ ఏఈ కి తెలియజేసి వారి చేత మార్కింగ్ ఇవ్వబడి,మొబైల్ యాప్ లో నిర్మాణ స్థాయి ఫోటోలను జియో టాగింగ్ చేసిన తర్వాత మాత్రమే ఇంటి నిర్మాణం ప్రారంభించాలన్నారు.నిబంధనల మేరకు నిర్మించుకున్న అందరు లబ్దిదారులకు నిర్మాణ స్థాయిలను బట్టి ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు భూపాలపట్నం గ్రామపంచాయితీ



పరిధిలో బేస్మెంట్ పూర్తి చేసుకున్న 35 మంది లబ్దిదారులకు బేస్మెంట్ బిల్ ఒక లక్ష రూపాయలు, స్లాబ్ లెవల్ పూర్తి చేసుకున్న 12 మంది లబ్దిదారులకు మరో లక్ష రూపాయల బిల్ నేరుగా లబ్దిదారుల ఖాతకు జమ చేయడం జరిగిందన్నారు. బిల్లులు చెల్లించడంలో ఎటువంటి జాప్యంలేదని, నిబంధనలు పాటించకుండా ఇంటి నిర్మాణం చేపడితే మాత్రం పైకము చెల్లించడం జరగదు అని అయన తెలిపారు.అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్స వానికి సిద్ధంగా వున్న ఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలించారు.ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులు అందరూ మోడల్ హౌజ్ ని సందర్శించి ప్రభుత్వం అందించే సొమ్ముతో ఇల్లు ఎలా పూర్తి చేసుకోవాలో తెలుసుకొని ఆర్థికంగా అదనపు భారం పడకుండా ఇల్లు పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వం కల్పించే ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. కార్యక్రమం లో ఎంపీడీవో సునీల్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ వినీత , కార్యదర్శులు చంద్రకుమార్, అశోక్, ఉమామహేష్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# భార్య కాపురానికి రానందుకు బలవన్మరణం

చంద్రుగొండ ప్రభాతవార్త :



చంద్రుగొండ మండలం వెంకటాయ తండా గ్రామానికి చెందిన మధుసూదన్ రావు (28) భార్య కాపురానికి రాకపోవడంతో జీవితం పై విరక్తి చెంది పురుగుమందు తాగి మృతి చెందినట్లు మంగళవారం చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి వెంకటయ్య తండా గ్రామానికి చెందిన మధుసూదన్ రావు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. కొన్ని రోజులు భార్యాభర్తలు బాగానే ఉన్నారు. ఇటీవల ఇరువురి మధ్య గొడవలు రావడంతో భార్య పుట్టింటికి వెళ్లి రావడం లేదు. దీంతో మృతుడు మద్యానికి బానిస అయ్యాడు ఈనెల 9వ తేది రాత్రి పురుగుల మందు తాగాడు కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలియజేశాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కొత్తగూడెం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి రామచంద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# 192 కేజీల నల్లబెల్లం, 05 కేజీల పటిక పట్టివేత..

లక్ష్మీదేవిపల్లి, జూన్ 10 - ప్రభాతవార్త:



కొత్తగూడెం మేదరబస్తికి చెందిన దివాకర్ రాజు అను వ్యక్తి నాటుసారా తయారీకి వాడే ముడి పదార్థాలు అయిన నల్లబెల్లం, పటికలను అమ్ముతున్నాడన్న ఖచ్చితమైన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించిన కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం (192) కేజీల నల్లబెల్లం, (05)కేజీల పటిక పట్టుకుంది. గత కొంత కాలంగా దివాకర్ రాజు నాటుసారాయి తయారీదారులకు ముడిపదార్థాలు అమ్ముతున్నాడని అతని మీద కేసు నమోదు చేసి అతని వద్ద నుంచి నల్లబెల్లం, పటిక స్వాధీనం చేసుకున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరమ్ చంద్ తెలిపారు. ఈ తనిఖీల్లో డిటిఎఫ్ ఎస్ ఐ గౌతమ్, సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, గురవయ్య, వెంకట నారాయణ, శ్రావణి, పార్థసారథి పాల్గొన్నారు.

# గట్టు తగాదా జరిగిన ఘర్షణ కేసులో ముగ్గురు అరెస్టు

కారేపల్లి జూన్ 10 ప్రభాతవార్త:

సింగరేణి మండలం మంగలి తండా గ్రామంలో సోమవారం జరిగిన గట్టు తగాదా విషయంలో జరిగిన ఘర్షణలో బాధితులపై హత్య యత్నం చేసినందున ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కారేపల్లి ఎస్సై బి గోపి తెలిపారు. కారేపల్లి పోలీస్ స్టేషన్లో మంగళవారం మాట్లాడుతూ సోమవారం ఉదయం పొలం గట్టు విషయంలో జరిగిన వివాదంలో అదే గ్రామానికి చెందిన ఎర్ర నాగుల హుస్సేన్, ఎర్ర నాగు నాగరాజు, ఎర్ర నాగుల వీరన్న లను మంగళవారం అరెస్టు చేసి, జ్యుడిషల్ కస్టడీకి తరలించినట్లు ఎస్సై బి గోపి తెలిపారు. భూతగాదాలు, గట్టు పంచాయతీల విషయంలో గొడవలు పడి దాడులకు పాల్పడితే,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ప్రశ్నించే కమ్యూనిస్టులపై కక్షకట్టిన 'మోడిషా'

- ఆపరేషన్ కగార్ నియంత పాలనకు పరాకాష్ట...
- పేదవర్గాల ఎర్ర జెండానే భరోసా...
- స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టు సత్తా చాటుదాం...
- గ్రామీణాభివృద్ధిపై ప్రేత్యేక ద్రుష్టి సారించాం...
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు...



*పాల్వంచ టౌన్, జూన్ 10 - ప్రభాతవార్త:*
ప్రశ్నించే కమ్యూనిస్టుల పై నరేంద్ర మోదీ, అమిత్ షా కక్ష కట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో సిపిఐ పాల్వంచ మండల 19వ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని తొలుత అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, మహాసభ ప్రారంభ సూచీగా అరుణ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలని అన్నారు. 2026 మార్చి 31 వరకు నక్సలైట్లను అంతముందిస్తామని లక్ష్యంగా పెట్టుకునిమరి ఎన్ కౌంటర్లు చేస్తుండడం, మరోపక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని కోరారు. పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తనను ఎమ్మెల్యే గా గెలిపించిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తలిపారు. అంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి శిరీ సాబీర్ పాషా మాట్లాడుతూ దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండానేనని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పూర్తి అవగాహన తో ప్రజాసమస్యలపై స్పందించాలని పిలుపునిచ్చారు. గుండాల నాగరాజు, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, ప్రజాసంఘాల నాయకులు చెన్నయ్య, వేముల కొండలరావు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వేములపల్లి శ్రీను, మనేం వెంకన్న, శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు, వట్టి కొండ మేరమ్మ, ఎల్లంకి శివరావు, వగెల పద్మ, మేక రాంబాబు, చంచలపురి శ్రీనివాసరావు, సాయిల శ్రీను, జరుపుల మోహన్, మాలోత్ హరి, సుంకర రంగారావు, లావుడియా చందులాల్, ఎండ్రావత్ ప్రభావతి, మద్దుల వీర మోహన్ రావు, బానోత్ విజయ్, జక్కుల లింగేశ్వర్, ఆడపు పెద్ద వెంకటరామయ్య, భూక్యా రమేష్, ఆవుల సతీష్, వనపర్ల జకరయ్య, లచ్చిరాం, చల్లా కృష్ణ, ఉండ్రావత్ రవి, నిట్టమృత్ రావు, వజ్జ వాసు, కుంజా రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ పై రైతులందరికి విత్తనాలు సరఫరా చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త:** రాయితీ పై రైతు లందరికి విత్తనాలు సరఫరా చేయాలనీ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ అన్నారు.మండల కేంద్రంలో రైతు సంఘం మండల జనరల్ బాడీ సమావేశం తోట నాగేశ్వరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అదితిగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ హాజరై మాట్లాడుతూ రైతులందరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ పై విత్తనాలు పత్తి, వరి, మిర్చి, అపరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్ట పోయిన రైతులందరిని ప్రభుత్వం ఆడుకోవాలని అన్నారు. రైతులందరికి సకాలంలో రైతు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న ఎరువులు, పురుగు మందుల షాపుల్లో నకిలీ విత్తనాలు అమ్మకుండా వ్యవసాయ, రెవిన్యూ అధికారులు తనిఖీలు చేసి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. అనంతరం మండలంలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. అధ్యక్షులులుగా తోట నాగేశ్వరావు, కార్యదర్శి కంటెం సత్యం, ఉపాధ్యక్షులు అంతటి కుమార్, సహాయకార్యదర్శి భోగట విజయ్ కుమార్, కోశాధికారి జొన్నల నాగేశ్వరావు, గా నియమితులు అయ్యారని ప్రకటనలో తెలిపారు. మండల కమిటీ సభ్యులు గొంది రమణయ్య, రాములు, ఆనంద్, ముత్తేష్, రంగయ్య, సున్నం నరసింహారావు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సూపరిపాలనకు 11 సంవత్సరాలు

**ములుగు, జూన్ 10, ప్రభాతవార్త :** ములుగు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల పరిపాలన విజయాలపై పార్టీ జెండావిష్కరణ .మరియు కార్యశాల. నూతన మండల కమిటీ పరిచయ కార్యక్రమం మరియు బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి సంబంధించిన బీజేపీ మండల కార్యశాల బీజేపీ మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కొత్త మండల కమిటీ సభ్యులకు పరిచయం, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా ..బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మరియు ఉపాధ్యక్షులు, ములుగు మండల ఇంచార్జి ఏనుగుల రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ!"ఆపరేషన్ సిందూర్" విజయంతో దేశ దౌత్య సామర్థం మరోసారి నిరూపితమైందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వం దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయంగా పెంచిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక వ్యవస్థ లో నాలుగవ స్థానంలో నిలబెట్టేలా చేశారని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీల అన్ని మోసం అని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అని పేరు చెప్పి ఇందిరమ్మ కమిటీలతో కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం దౌర్భాగ్యం అని అలాగే నిరుపేదలైన అర్హులకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి చేరుకొని ప్రజలకు 11 సంవత్సరాల మోడి సారధ్యంలో కేంద్ర ప్రభుత్వ విజయాలు మరియు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు.అలాగే రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ నెలలో ఇచ్చినటువంటి కార్యక్రమాలు పర్యావరణ దినోత్సవం, యోగా డే, శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్,ఎమర్జెన్సీ డే విధించి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా చేర్చించటం మొదలగు కార్యక్రమాలు కార్యకర్తలు విజయవంతంగా అన్ని గ్రామాలలో అమలు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర యస్. టి. మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకాల కృష్ణాకర్ రావు, జిల్లా నాయకులు దొంతిరెడ్డి రవి రెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, గాదాం కుమార్, ఎలుకతుర్తి శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి కుక్కల పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షులు లింగంపల్లి రవీందర్రావు,గాదం మాధవి హేమాద్రి , కార్యదర్శులు వెలుపుగొండ రఘువీర్, గుండెబోయిన శ్రీహరి గౌడ్, బద్దుల లక్షి ్మ,యాటసాగర్, కోశాధికారి వైనాల సంపత్, నాయకులు అట్ల రాజు, సముద్రాల అశోక్, భూక్య కిరణ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ తదితరులు




# భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో మరో విద్య శిఖరం .

**- గీతాంజలి స్కూల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే**

*కొత్తగూడెం, జూన్ 10 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో మంగళవారం రోజున గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో గీతాంజలి పబ్లిక్ స్కూల్ అత్యాధునిక హంగులతో, కేం బ్రిడ్జి సిలబస్ తో కూడిన పాఠశాలను సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో ఇంటర్నేషనల్ ,ఐజిసిఎస్ఈ, కేం బ్రిడ్జ్ సెలబస్ తో ప్రారంభించడం భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతం ప్రజలు చేసుకున్న పుణ్యమని ఇంత మంచి ఇంటర్నేషనల్ హంగులతో కూడినటువంటి పాఠశాలను ప్రారంభించిన గీతాంజలి స్కూల్ ఆఫ్ చైర్మన్, డైరెక్టర్స్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. గీతాంజలి పబ్లిక్ స్కూల్ ప్రారంభంతో భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో నాణ్యతతో కూడిన విద్యా సౌకర్యాలు ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి న అవసరం లేకుండా నాణ్యత తో కూడిన విద్య తమకందుబాటులో ఉండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా గారు మాట్లాడుతూ సకలహంగులతో కూడిన ఇంటర్నేషనల్ స్కూల్ భద్రాద్రి కొత్తగూడెం రావడం ఇదే మొదటిది అని ఏసీ గదులు, ఏసి బస్సులతో, డిజిటల్ బోర్డులతోఇంత మంచి స్కూల్ రావడానికి సహకరించిన సిపిఐ ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు గారి చొరవతో నాణ్యతతో కూడిన విద్య విద్యార్థులకు అందుతుందని ఇంత మంచి ఆలోచన చేసిన గీతాంజలి గ్రూప్ ఆఫ్ చైర్మన్స్ వేములపల్లి సుబ్బారావు గారికి డైరెక్టర్స్, ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు గారు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యా వ్యాపారంగా కొనసాగుతుందని విద్యను వ్యాపారం చేయకుండా విద్యను ఒక సేవ దృక్పథంతో భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఇంటర్నేషనల్, కేంమ్ బ్రిడ్జి సిలబస్ తో , గీతాంజలి పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో100 కు పైగా తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలలోని సౌకర్యాలను చూసి ఎంతో సంతోషపడ్డారు.ఈ కార్యక్రమాలలో భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతానికి చెందిన సిపిఐ పార్టీ నాయకులు, నర్సంపేట నుండి విచ్చేసిన నాయకులకు,ఉపాధ్యాయులకు గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.



# దివ్యాంగులకు సహాయ ఉపకరణముల కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ

కొత్తగూడెం టౌన్, జూన్ 10 – ప్రభాతవార్త:

జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాల కొరకు అర్హులైన వారి నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనిన పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు . రిట్రో ఫిట్టేడ్ మోటార్ వాహనాలు 51, బ్యాటరీ వీల్ చైర్లు 15, మొబైల్ బిజినెస్ బ్యాటరీ వీల్ చైర్లు20 , బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో 1, హైబ్రిడ్ వీల్ చైర్ 5, లాప్టాప్స్ 23, టాబ్స్ 13, 5జి స్మార్ట్ ఫోన్ 3 ట్రై సైకిల్ వీల్ చైర్లు వినికిడి యంత్రాలు కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు, అర్హతను అనుసరించి సహాయ ఉపకరణముల కొరకు ఈనెల 18లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చేసుకున్న దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం ఐడీవోసీ గ్రౌండ్ ఫ్లోర్ 1 నందు దరఖాస్తులు అందించవలసిందిగా తెలియజేశారు. ఇతర వివరముల కోసం 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# అమ్మ మాట అంగన్వాడి బాట

## - అంగన్వాడి విద్య పిల్లలకు మొదటి అడుగు

## - సి డి పి ఓ. పద్మశ్రీ

కొత్తగూడెం టౌన్, జూన్ 10 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం అర్బన్, రామవరం సెక్టార్, రామవరం 4 సెంటర్ లో అంగన్వాడీ అమ్మఒడి కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిధిగా ఐసీడీఎస్ సీడీపీవో పద్మశ్రీ పాల్గొని ప్రారంభించారు. అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు, సూపెర్వైజర్ పార్వతీతో పాటు చిన్నారులు, తల్లిదండ్రులతో వీధి, వీధి పిల్లలతో ఓల్డ్ పోలీస్టేషన్ ఏరియా, నెహ్రూ బస్తీ ర్యాలీ చేయడం జరిగింది. ఈ నెల 10 నుంచి 17 వ తేది వరకు బడి బాట ప్రోగ్రాం చెయ్యాలి.అంగన్వాడీ పిల్లలకు విద్య మొదటి అడుగు అట పాటలతో విద్య, ఇంగ్లీష్ తెలుగు రైమ్స్, కథలు, పాటలు, సృజనాత్మకత కృత్యాలు, చదవాడికి, వ్రాయడానికి కావాల్సిన నైపుణ్యాల పై ప్రత్యేక శ్రద్ధ.అంగన్వాడీ కేంద్రాలలో అందుతున్న సౌకర్యాల ను పిల్లల తల్లిదండ్రులకు వివరించాలి, అలానే కిశోర బాలికలకు పల్లి చిక్కి తోపాటు కౌన్సలింగ్ కూడా ఇవ్వాలని చెప్పడం జరిగింది.ఇందులో పాల్గొన్న వాళ్ళు రామవరం సూపర్వైజర్ పార్వతి ..అంగన్వాడీ టీచర్స్ రాధికా,నాగమణి, జ్యోతి,మంగ తాయి, మంజు, హెల్పర్స్ నిర్మల, భవాని,వరలక్ష్మీ పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్లు దానం చేసిన యువకుడు

కొత్తగూడెం టౌన్, జూన్ 10 – ప్రభాతవార్త:



తాను చనిపోతూ మరొకరికి తన కంటి ద్వారా చూపునివ్వాలనే ఆ యువకుడి ఆశయం నెరవేరింది. అనారోగ్యంతో జిల్లాలోని చంద్రుగొండ మండలం వెంకట్యాతండాకు చెందిన ఇస్లావత్ మధుసూదన్‌రావు మృతి చెందారు. తాను తన మరణం అనంతరం కంటిని దానం చేస్తానని చెప్పడంతో డాక్టర్ అగర్వాల్స్ ఐ బ్యాంక్ కొత్తగూడానికి చెందిన విష్ణు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న ఆ యువకుడి మృతదేహం నుంచి కళ్లు సేకరించారు. మృతుడి కుటుంబానికి ఐ డొనేట్ చేసిన సర్టిఫికెట్‌ను అందించారు.



# విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో రాణించాలి

## - జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం, జూన్ 10 – ప్రభాతవార్త:



ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాల పురుగులుగా మారుతున్నారని, అలా కాకుండా సాంస్కృతిక పోటీల్లో,క్రీడల్లో రాణించినప్పుడే వారు మానసిక ఉల్లాసంగా ఉంటారని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని రైల్వే ఫంక్షన్ హాల్ నందు కొత్తగూడెం ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సూపర్ డాన్స్ సీజన్ 10 పోటీలకు ముఖ్య అతిథిగా కామేష్ హాజరై డాన్స్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం నుంచి రాత్రి వరకు కేవలం పుస్తకాలకే పరిమితం చేస్తున్నారని అన్నారు. ఇలా చేయడం వల్ల వారిలో దాగి ఉన్న కళలను బయటకు తీయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అలా కాకుండా ప్రతీ ఒక్కరిలో అంతర్లీనంగా ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి,వారికి తగిన శిక్షణను ఇస్తే అద్భుతాలు సృష్టించవచ్చునని అన్నారు. డాన్స్ పోటీలకు విచ్చేసిన చిన్నారులను చూస్తుంటే ముచ్చటేస్తుందన్నారు.ఎలాంటి బెరుకు లేకుండా చిన్నారులు అద్భుతంగా తమ నృత్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు.కొత్తగూడెం కళాకారులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.సూపర్ డ్యాన్సర్ 1వ సిరీస్ వల్లే 10 సిరీస్ పోటీలు చాలా చక్కగా నిర్వహించిన డాన్స్ మాస్టర్ ప్రభురాజ్ ను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో తెరాలా లక్ష్మీ వీరభద్రం, భవాని, ఆలీ, పుష్కల్, కమల్, కృష్ణ, యాకూబ్, వినయ్, గోవింద్, క్రాంతి కుమార్, శ్రీను, పూల రవీందర్, శ్యామ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ వృక్షజాతి గింజలను అందజేసిన విశ్వామిత్ర చౌహాన్

కొత్తగూడెం టౌన్, జూన్ 10 – ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత మూడు సంవత్సరాలుగా ప్రతిరోజు మొక్కలు నాటుతూ కృషి చేస్తున్న చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ గత 15 సంవత్సరాలుగా గింజలు సేకరిస్తూ సీడ్ మాన్ గా పేరొందిన హరినాథ్ గారితో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ గారి సూచనల మేరకు వేసవి సెలవుల్లో అడవుల నుండి సేకరించినటువంటి వృక్షజాతికి చెందిన గింజలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎఫ్‌వో క్రిష్ణ గౌడ్ నీళీ గారికి పెద్దలు 40 సంవత్సరాలుగా ప్రకృతికి విశేష సేవ అందిస్తున్న మొక్కల వెంకటయ్య గారితో సీడ్ మాన్ హరినాథ్ గారితో కలిసి గింజలు అందజేసి వారి సిబ్బందితో అడవిలో చల్లించాల్సిందిగా కోరినారు ఈసందర్భంగా జిల్లా అటవీ అధికారి చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ ప్రకృతికి చేస్తున్న సేవలకు గాను ప్రశంసిస్తూ శాలువతో సన్మానించి అభినందించారు ప్రతి ఒక్క తల్లితండ్రులు తమ చిన్నారులకు మొక్కలు నాటే విధంగా ప్రేరేపించాలని మొక్కల పట్ల అవగాహన కలిగించాలని విశ్వామిత్ర చౌహాన్ లా తమ పిల్లలను తీర్చిదిద్దాలని అన్నారు అనంతరం వనవిహార్ ఆవరణంలో జిల్లా అటవీశాఖ అధికారితో కలిసి లిచి మొక్కలు నాటారు ఈ క్రింది గింజలను జూలిలిలే నీళీ గిలినినిళీ ఆధ్వర్యంలో జిల్లా అటవీ శాఖ అధికారికి మొక్కల వెంకటయ్య గారు సీడ్ మాన్ హరినాథ్ గారు ప్రకృతి ప్రేమికుడు చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ అందజేయడం జరిగింది. విప్ప గింజలు, మామిడి గింజలు, ఇరికి గింజలు, పొగడ గింజలు, రుద్రాక్ష గింజలు, సింధూరం గింజలు, సపోట గింజలు, జీడీమామిడి గింజలు, నేరేడు గింజలు, కుంకుడు గింజలు, చింత గింజలు, మారేడు గింజలు, వేగిసా గింజలు, ఎర్రచందనం గింజలు, బాధం గింజలు, అడవి బాదం గింజలు, మునగ గింజలు, తాని గింజలు, కరక గింజలు, ఇత గింజలు, రేలా గింజలు, దాదాపుగా రెండు లక్షలకు పైగా గింజలను అందజేశారు.

# చిన్న నిర్లక్ష్యం పెను ప్రమాదాలకు మూలం...

## - ఏరియా సేఫ్టీ అధికారి వెంకటేశ్వర్లు

రుద్రంపూర్, జూన్ 10 – ప్రభాతవార్త:



చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెను ప్రమాదాలకు దారితీస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలని ఏరియా సేఫ్టీ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం వీకే వర్క్‌షాప్‌లో జరిగిన ప్రాణాంతక ప్రమాదాల నివారణకు సంబంధించిన ప్రత్యేక భద్రతా అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వీకే వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి, వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్లు శంకర్, అనిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, కార్మికులకు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన భద్రతా చర్యల పట్ల అవగాహన కల్పించారు. ఏరియా రక్షణ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, భద్రతా నియమాలు విస్మరిస్తూ చేసే చిన్న నిర్లక్ష్యమే ప్రాణాంతక ప్రమాదాలకు మూలమని, కాబట్టి పూర్తి స్థాయిలో రక్షణ సూత్రాలు పాటించి ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా విధులు నిర్వహించాలని కోరారు. ప్రమాదాలు జరగడం వల్ల ప్రతి కార్మికుడితో పాటు అతని కుటుంబం కూడా అనేక విధాలుగా బాధలు అనుభవించాల్సి వస్తుందని, ఈ పరిస్థితిని అర్థం చేసుకొని ప్రమాదం జరగకుండా రక్షణ సూత్రాలు పాటించాలని సూచించారు. వర్క్‌షాప్ ఇంజనీర్ శంకర్ మాట్లాడుతూ, ప్రతి కార్మికుడు సురక్షితంగా ఉంటేనే అతనితో పాటు కుటుంబం మరియు సింగరేణి సంస్థ కూడా బాగుంటాయని, కాబట్టి సేఫ్టీ విషయంలో రాజీపడకుండా రక్షణ సూత్రాలు పాటించాలని కోరారు. ఇంజనీర్ టి. అనిల్ మాట్లాడుతూ, ప్రతి ఏటా వర్షాకాలంలో విద్యుత్‌కు సంబంధించిన ప్రమాదాలు జరుగుతుంటాయని, ఇంట్లో సాధారణంగా వాడే వివిధ ఎలక్ట్రికల్ గృహోపకరణాలు, కరెంట్ తీగల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ, అధికారులు సూచించిన విధంగా రక్షణ సూత్రాలు పాటించి వర్క్‌షాప్‌లో ప్రమాదాల నివారణకు తోడ్పాటు అందిస్తామని, సింగరేణిలో ప్రమాద రహిత వర్క్‌షాప్‌గా తమ వర్క్‌షాప్‌ను నిలబెట్టుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్క్‌షాప్‌లో మెజారిటీ కార్మికులు వివిధ ఆరోగ్య కారణాల వల్ల శస్త్రచికిత్సలు జరిగి, సర్వీస్ దగ్గరపడి, విధిలేని పరిస్థితుల్లో ఫిట్ ఫర్ సర్ఫేస్‌గా మారి వయోభారంతో పనులు చేస్తున్నారని తెలిపారు. వారికి ఉన్న ఆరోగ్య పరిస్థితిలో బరువులు ఎత్తే క్రమంలో కొందరు ప్రమాదాల బారిన పడుతున్నారని, వారు ప్రమాదాల బారిన పడకుండా యాజమాన్యం వారి పట్ల సానుకూల వైఖరితో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. వర్క్‌షాప్‌లో బరువులు ఎత్తుటకు ఫోర్క్ లిఫ్టర్ వాహనాలు సమకూర్చాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఫోర్‌మెన్ నాగమోహన్, రాంచందర్, యాకుబుద్దీన్, గుమ్మడి వీరన్న, సముద్రాల శ్రీనివాస్, కరుణాకర్, నరేశ్,టీ ఆర్ ఎస్ రాజు,కిరణ్ కుమార్, అంకుష్, సలిగంటి శ్రీనివాస్,శ్రీహరి, బాలరాజు, రాజయ్య, ముజాహిద్దీన్, అజ్గర్ అలీ అన్ని సెక్షన్ ల కార్మికులు, అప్రెంటిస్‌లు పాల్గొన్నారు.

# ఎస్‌డీఆర్ఎఫ్ అధునాతన పరికరాలను పరిశీలించిన ఎస్పీ





**లక్ష్మీదేవిపల్లి, జూన్ 10 – ప్రభాతవార్త:**

చాతకొండ 6వ బెటాలియన్ కమాండెంట్ డి .శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు 6వ బెటాలియన్ ను సందర్శించారు. నూతనంగా 100 మందిచే ఏర్పాటు చేసిన ఎస్‌డీఆర్ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్)బెటాలియన్ పోలీస్ సిబ్బంది యొక్క అధునాతనమైన పరికరాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... ఏ విధమైన విపతులు, ప్రమాదాలు ,వరదలు సంభవించిన మన ఎస్‌డీఆర్ఎఫ్ టీం ముందుండి ప్రజలను కాపాడి వారికి రక్షణ గా ఉండాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ డి.శ్రీనివాసరావు, ఆర్. ఐ లు , బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

## మహిళలపై జరిగే నేరాలపై అవగాహన

**- షీటీం ఎస్సై రమాదేవి**

**చుంచుపల్లి, జూన్ 10 – ప్రభాతవార్త:**


జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మహిళలపై జరిగే నేరాలపై సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్న మహిళలకు అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీ టీమ్ పాత్రని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై రమాదేవి మాట్లాడుతూ... మహిళల రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా మహిళలపై ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఫాలోయింగ్, కామెంట్స్, రాంగ్ కాల్స్, రాంగ్ మెసేజ్‌లు, మిస్ బిహేవింగ్ చేసినా,వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామజిక మధ్యమాలలో గాని ఇంకేవిధంగా ఇబ్బంది పెట్టినా అలా చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు న్యాయం జరిగేలా చూస్తూ, మహిళలని ఎవరైనా ఏ విదంగాఅయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు, బాధితుల వివరాలను పూర్తిగా గొప్యంగా ఉంచబడును అని తెలిపారు,మహిళలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ నంబర్ 8712682131కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ సూపర్ వైజర్ సతీష్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య,కానిస్టేబుల్ రాంబాబు హోంగార్డ్ వెంకటేశ్వర్లు, సీఎంఆర్ స్టాఫ్ పాల్గొన్నారు.



## హీరో బాలకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోనేరు చిన్ని

**కొత్తగూడెం, జూన్ 10 – ప్రభాతవార్త:**

నేడు 65వ జన్మదినం జరుపుకుంటున్న సినిమా హీరో నందమూరి బాలకృష్ణకు అఖిల భారత బాలకృష్ణ అభిమాన సంఘ గౌరవ అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, కోనేరు సాయి ప్రకీర్త్‌తో కలిసి హైదరాబాద్‌లోని బాలకృష్ణ ఇంటికి వెళ్లి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. బాలకృష్ణ ఆప్తులలో కోనేరు సత్యనారాయణ ఒకరు. కోనేరు కుటుంబంతో నందమూరి బాలకృష్ణకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి,గతంలో కూడా బాలకృష్ణ గారు కొత్తగూడెం పలు సందర్భాలలో పర్యటించడం జరిగింది.ఈ మేరకు రానోన్న రోజులలో కూడా బాలకృష్ణ గారికి ఆ దేవుడు సుఖ సంతోషాలతో నిండు ఆర్యోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని ఆ దేవుణ్ణి కోరుకున్నానని కోనేరు సత్యనారాయణ చెప్పారు.



## నకిలీ విత్తనాలను అరికట్టాలి: ఏఐయూకేఎస్

**పాల్వంచ టౌన్, జూన్ 10 – ప్రభాతవార్త:**





అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) పాల్వంచ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచ మండల తాసిల్దార్‌కు వివిధ డిమాండ్లతో మెమోరాం ఇవ్వటం జరిగింది. ఈసందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ... ఈ సంవత్సరం రాష్ట్రంలో ఖరీఫ్ సాగుకు అవసరమైన ఎరువులు విత్తనాలు పురుగుమందులు వ్యవసాయ పరికరాలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని పాత రుణాలు మాఫీ చేయాలని రైతు భరోసా కౌలు,పోడు భూములకు , కూడా రైతు భరోసాను అమలు చేయాలని అదేవిధంగా సీజన్ నాటి పెండింగ్ సన్నధాన్యం బోనస్ వెంటనే చెల్లించాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు లప్రకారం కనీసం మద్దతు ధరలు నిర్ణయించాలని ఎం ఎస్ పి చట్టబద్ధత కల్పించాలని సమగ్ర పంటల బీమా వెంటనే అమలు చేయాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని రైతులందరికీ సరిపడినన్ని విత్తనాలు ఎరువులు, ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీల ద్వారా ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చిన వెంటనే రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని అధికారులకు వచ్చి ఇప్పటికీ 18 నెలలు కావస్తున్న రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయలేదని వెంటనే రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు రైతులందరికీ రైతు భరోసా ఇప్పటికీ వేయలేదని వెంటనే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని నకిలీ విత్తనాలతో రైతులకు మోసం చేసే కంపెనీలు నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయించే వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు రాయబారం వెంకటేశ్వర్లు నకిరికంటి నాగేశ్వరరావు యర్రగొర్ల రామారావు వేల్పుల రమేష్ కుంజా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.









## రైతుల సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**- డిప్యూటీ తహశీల్దార్ ప్రసన్న**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించేందుకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసిల్దార్ (డిటి) ఎల్ ప్రసన్న అన్నారు. మంగళవారం చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో చంద్రుగొండ రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న రైతులు పాల్గొని వారి సమస్యలను దరఖాస్తు రూపంలో గ్రామసభలో అందజేశారు. దరఖాస్తు అందుకున్న రెవిన్యూ అధికారులు దరఖాస్తు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేసుకొని. రైతులకు దరఖాస్తు అందినట్టుగా రిసిప్ట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో నూతన భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలు రైతుల ద్వారా తెలుసుకొని సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులన్నిటిని నమోదు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతు సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. అలాగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకొని వారు ఈనెల 12వ తేదీలోపు రెవిన్యూ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ తారచంద్, పంచాయతీ కార్యదర్శి జి రాజేందర్, సీనియర్, జూనియర్, అసిస్టెంట్లు, రైతులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన నోయల్ విన్సెంట్

**పాల్వంచ టౌన్, జూన్ 10 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వి.వి.యన్ ఇండోర్ స్టేడియంలో జూన్ 7 నుండి 8 తేదీల వరకు జరిగిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్వంచకు చెందిన శ్రీవిద్య స్కూల్ పదవ తరగతి విద్యార్థి పి.నోయల్ విన్సెంట్ అద్భుత ప్రదర్శన ఇచ్చి అండర్17 మరియు అండర్19 బాలుర డబుల్స్ విభాగాల్లో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన నోయల్ కి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇంటూరి రవికుమార్, డాక్టర్ సావిత్రి, కోచ్ అఫ్జల్, స్పేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య. శ్రీవిద్య స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న తదితరులు సన్మానించి, అభినందనలు తెలిపారు.

# మధిర ఆర్టీసీ డిపో ఆధునీకరణకు రూ.8.5 కోట్లు మంజూరు

**- నేడు భూమి పూజ చేయనున్న డిప్యూటీ సీఎం, మంత్రి పొన్నం**

**మధిర జూన్ 10 ప్రభాతవార్త :**

మధిర ఆర్టీసీ డిపో బస్టాండ్ ఆధునికరణ పనులకు 8.5 కోట్లు నిధులు మంజూరయ్యాయి. మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిన క్రమంలో ఈ ప్రాంతంలో ఉన్న ఆర్టీసీ డిపో కు మెరుగైన పరిస్థితులను సర్వీసులను డిపో ఆర్థిక వనరులను సమకూర్చుకునే పరిస్థితులను కల్పించే దిశగా ఆధునికరించాలన్న ఆలోచన మేరకు ఈ ఏడాది జనవరి నెలలో డిపోకు సంబంధించి చేపట్టవలసిన పనులు ఇతర అంశాలపై ఇంజనీరింగ్, పర్యవేక్షణ అధికారుల తో కూడిన ప్రత్యేక కమిటీతో ప్రతిపాదనలు సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ ద్వారా డిపో ఆధునికరణ కు సంబంధించి రూ.8.5 కోట్ల తో ప్రతిపాదనలకు ఆర్టీసీ బోర్డు ఆమోదము లభించడంతో పాటు నిధులు మంజూరు కావడం జరిగింది. మధిర సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా మధిర బస్టాండ్ ఆధునీకరణకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు నిధులు మంజూరు కావడం గమనార్హం. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న మధిర నియోజకవర్గం వ్యవసాయ, వ్యాపార, వాణిజ్యపరంగా దినదినాభివృద్ది చెందుతున్నది. ఇరు ప్రాంతాలకు కేంద్రంగా ఉండడం తో సరిహద్దు ప్రాంతాల ప్రజలు మధిర నియోజకవర్గం నుండి నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఖమ్మం హైదరాబాద్ సర్వీస్ లతోపాటు విజయవాడకు ఆర్డినరీ సర్వీసులు నడుపుతున్న పరిస్థితులకు మాత్రమే డిపో పరిమితమైంది. గతంలో ఈ డిపో నుండి ఉమ్మడి రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాలు ముఖ్య పట్టణాలకు సర్వీసులను నడిపి ప్రజలకు మెరుగైన సేవలు అందించే డిపోగా ఉండేది. గత పదేళ్ల కాలంలో సర్వీసులను తగ్గించడంతోపాటు కొత్త బస్సులు కొనుగోలు ప్రక్రియ చేపట్టకపోవడం, కొత్త బస్సులను కేటాయించినప్పటికీ మధిర డిపో కు బస్సులను కేటాయించకపోవడం, ఒక దశలో డిపోను మూసివేస్తారన్న ప్రచారాల నేపథ్యంలో డిపోను కాపాడుకునేందుకు మధిర ప్రజలు అఖిలపక్ష రాజకీయ నాయకులు ప్రత్యేకించి ప్రస్తుత డిప్యూటీ సీఎం, మధిర శాసనసభ్యులు నాటి టిఆర్ఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో డిపో ఎత్తివేత ప్రక్రియ నిలిచిపోయింది. ఈ క్రమంలో ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆర్టీసీ సంస్థను



పరిరక్షించడంతోపాటు డిపోల ఆధునీకరణ ప్రక్రియను చేపట్టుతామని, కొత్త బస్సులను కొనుగోలు చేయడంతో పాటు రవాణా సౌకర్యాలను కల్పించి సర్వీస్ లను పెంచుతామన్న హామీలో భాగంగా మధిర డిపో ను ఆధునికరించే దిశగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చర్యలు చేపట్టారు. ప్రస్తుతం డిపో పరిధిలో ఉన్న భూమిలో ప్రత్యేకమైన మార్కెటింగ్ షాపింగ్ కాంప్లెక్స్ను కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆర్టీసీ డిపోకు ఆదాయం చేకూరడంతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు సౌకర్యాల కల్పన కు చర్యలు చేపట్టనున్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే కారిడార్ కలిగి తెలంగాణలో చివరి స్టేషన్గా ఉన్న మధిర కు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం కూడా ఆర్టీసీ డిపో, బస్టాండ్ ఆధునికరణ ద్వారా సౌకర్యాల కల్పన కు మార్గం సుగమం కానున్నదని చెప్పవచ్చు. కార్యక్రమానికి రానున్న రవాణా శాఖ మంత్రి పొన్నం: మధిర డిపో ఆధునికరణ పనుల ప్రారంభానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు ఆయన మధిరకు రానున్నారు. మధిర డిపోకు ఎలక్ట్రికల్ బస్సులు: ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతంగా ఉన్న మధిర ఆర్టీసీ డిపోకు కొత్తగా ఎలక్ట్రికల్ బస్సులను మంజూరు చేయనున్నట్లు రవాణా శాఖ వెల్లడించింది. స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విన్నపం మేరకు మధిర డిపో నుండి రాష్ట్రంలోని అన్ని ముఖ్య పట్టణాలకు పుణ్యక్షేత్రాలకు సరిహద్దు రాష్ట్రం ఏపీలోని పుణ్యక్షేత్రాలకు సర్వీసులను నడిపే దిశగా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం కోరిన మేరకు ఆ దిశగా రవాణా శాఖ చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ఈ మేరకు నేటి కార్యక్రమంలో స్వయంగా రవాణా శాఖ మంత్రి ద్వారా ప్రకటన చేయించనున్నట్లు తెలిసింది.




# పెట్టుబడిదారి సమాజంలో శ్రమకు, కష్టజీవులకు విలువ ఉండదు

**- సీపీఎం రాష్ట్ర నాయకులు పోలేపల్లి సోమయ్య**

**బోనకల్, ప్రభాతవార్త:**



పెట్టుబడిదారి సమాజంలో శ్రమకు, కష్టజీవులకు విలువ ఉండదని సీపీఎం రాష్ట్ర నాయకులు పోలేపల్లి సోమయ్య, విద్యావిభాగం సభ్యులు బండారు రమేష్ అన్నారు. మండలంలోని చిరునోముల గ్రామంలో మధిర డివిజన్ రాజకీయ శిక్షణా తరగతులు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టులు దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేస్తారన్నారు. కార్యకర్తలకు సిద్ధాంతంపై అవగాహన కల్పించేందుకే ఈ రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమి, పరిశ్రమల నుంచి సమాజానికి సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టులు దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. సిద్ధాంతంల పై అవగాహన కలిగించేందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమి. పరిశ్రమల మంచి సమాజానికి కావలసిన వస్తువులు. సరుకులు సరుకుల ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఉత్పత్తి జరిగేటప్పుడే ఊపిరి జరుగుతుందన్నారు. దోపిడీ లేని సమాజం నిర్మాణం కోసం సిపిఎం పోరాటం చేస్తున్న అన్నారు. 10 శాతం మంది దగ్గర 52 భూమి కేంద్రీకృతమైందన్నారు. మంది దగ్గర4.1 శాతం భూమి మాత్రమే ఉందన్నారు దేశంలో అక్షరాస్యత శాతం తక్కువ ఉన్న రాష్ట్రల లో మాత్రమే బిజెపి గెలుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ కార్యదర్శి మదుపల్ల గోపాలరావు. దొండపాటి నాగేశ్వరరావు. చింతలచెరువు కోటేశ్వరరావు. పాపినేని రామ నర్సయ్య. కిలారు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 19, 20 తేదీల్లో మధిరలో సిపిఐ జిల్లా మహాసభలు

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి**

**మధిర, జూన్ 10 ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా సిపిఐ పార్టీ జిల్లా మహాసభలు జూలై 19, 20 తేదీల్లో మధిరలో నిర్వహించనున్నట్లు జిల్లా కమిటీ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి తెలిపారు. మంగళవారం మధిరలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రజలలో మమేకమై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి,ఈ ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు ప్రజా ఉద్యమాలు నిర్మించి పేద ప్రజలకు భూములు పంచిపెట్టి వ్యవసాయ కూలీలు రైతాంగ పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐదేనన్నారు. పేద ,మధ్యతరగతి ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేసేందుకు ఈ జిల్లా మహాసభలు వేదిక కానున్నాయన్నారు. మహాసభల్లో సీపీఐ చేపట్టిన కార్యక్రమాలనుసమీక్షించుకోవడంతో పాటు



భవిష్యత్ పోరాటాల కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన చేయనున్నట్లు తెలియజేశారు. 14న స్థానిక రిక్రియేషన్ క్లబ్ లో నిర్వహించనున్న జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సమావేశానికి పార్టీ శ్రేణులు, అభిమానులు, వామపక్ష కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.ఈ సమావేశం లో సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండల్ రావు, జిల్లాసమితి సభ్యులు ఎం ఏ రహీమ్,పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మడుపల్లి లక్ష్మణ్,వావా మురళి, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా వృక్షాలను నరికితే కఠిన చర్యలు

**- ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పి.డానియల్**

**ప్రభాతవార్త ముదిగొండ:**



అనుమతి లేనిదే వృక్షాలను నరికి నేలమట్టం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ సెక్షన్ అధికారి పి డానియల్ హెచ్చరించారు. మండల పరిధిలో కమలాపురం పంచాయతీ శివారి అయ్యగారిపల్లి ఈర్లచెరువుకట్ట సమీపాన నరికివేతకు గురైన వృక్ష సంపదను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈసందర్భంగా నేలమట్టమైన వృక్షాల ఆయన పరిశీలించారు. వృక్ష సంపదను అక్రమంగా నరికి వేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమన్నారు. అటవీ శాఖ నిబంధనల ప్రకారం నరికి వేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



# నేడు ముష్టికుంట్లలో సిపిఐ మండల మహాసభ

**బోనకల్, ప్రభాతవార్త :**

మండలంలోని ముష్టికుంట్లలో నేడు సిపిఐ మండల 17 వ మహాసభ సిపిఐ మండల సీనియర్ నాయకులు, అమరజీవి జక్కా నాగభూషణం ప్రాంగణం లో నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మన్ మహమ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి, ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, తూము రోషన్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, ఏఐకెఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావులు తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. కా వున కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

# ముగిసిన బాల్ బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం

**బోనకల్, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నందు మే 1వ తేదీ నుండి జూన్ 6 వ తేదీ వరకు స్థానిక బాల్ బ్యాట్మింటన్ సీనియర్ క్రీడాకారుడు శాంతి స్నేహ యూత్ అమరేశ్ లింగయ్య సారథ్యంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి పర్యవేక్షణలో 5 రోజులపాటు బాల్ బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరం నందు స్థానిక క్రీడాకారులతో పాటు సుమారు 30 మంది నూతన క్రీడాకారులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం శిక్షణ శిబిరంలో పాల్గొని క్రీడా సాధన చేశారు. త్వరలో జరగబోయే సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలకు తగిన శిక్షణ తీసుకున్నారు. క్రీడాకారుల అభ్యర్థన మేరకు ఈ శిక్షణ శిబిరం మరో 10 రోజులపాటు పొడిగించడం జరిగింది. శిక్షణ శిబిరం ముగింపు రోజు జరిగిన అంతర్గత ఆటల పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు విద్య తనకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో డి వై ఎస్ డి ఓ పంపిన మెడల్స్ ను సహకరించడం జరిగింది. శిక్షణ శిబిరం నిపు కార్యక్రమంలో నిర్వహించిన ఆటల పోటీల్లో తాడు ఆటలో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ విషయాన్ని వాల్ బ్యాడ్మింటన్ కోచ్ అమరేసి లింగయ్య తెలియపరిచారు.

# ఆదాయ పెంపు కు మార్గాలను మహిళలు అన్వేషించాలి...

**- స్త్రీ శక్తి భవనం పెండింగ్ పనులకు రూ.5 లక్షల చెక్ అందజేసిన వైనం..**

**- ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్‌ను సందర్శించిన కలెక్టర్**



**చింతకాని, ప్రభాతవార్త జూన్ 10:**

ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.. స్త్రీ టీ స్టాల్ షాపు ను పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు... స్త్రీ టీ షాప్ దగ్గర కాఫీ త్రాగి డబ్బులను ఫోన్ పే ద్వారా కలెక్టర్ చెల్లించారు... వ్యాపారం ఎదుగుదలకు వినూత్న పద్ధతులు ఆలోచించుకోవాలని ఆయన సూచించారు. సిటిజన్ సర్వీసెస్ పై శిక్షణ తీసుకొని జిరాక్స్ సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. సీజన్ కు అనుగుణంగా స్నాక్స్ అందుబాటులో పెట్టి విక్రయించాలని అన్నారు. వ్యాపారం విస్తరించేందుకు అవసరమైన సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి పూర్తి



స్థాయిలో అందిస్తామని అన్నారు. మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేస్తే ఎలా నడుస్తుందో పరిశీలించాలని అన్నారు. చింతకాని మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం నిర్మాణ పెండింగ్ పనులకు 5 లక్షలు అవుతుందని కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే 5 లక్షల చెక్ ను ఎంపీడీవోకు అందిస్తూ నెల రోజుల లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్త్రీ శక్తి భవనంలో ముందస్తుగా కనీస అవసరాలతో భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు మహిళలు రెగ్యులర్ గా సమావేశం అవుతూ చర్చలు జరిపి ఆదాయ సంపాదన మార్గాలు అన్వేషించాలని, మహిళా మార్ట్, జి రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్ మహిళల నుంచి వచ్చిన ఆలోచనల ప్రకారం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్థాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్పులు తీసుకుని వచ్చామని, తనకు ఒక సంవత్సరం గడువు ఇచ్చి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం ఎలా అందుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సమయంలో అనవసరంగా సిజేరియన్ ఆపరేషన్ లు జరుగుతున్నా యని, మహిళా సమాఖ్య సమావేశాల్లో ఇటువంటి అంశాలను చర్చించి సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాలు వివరించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏక రూప దుస్తుల కుట్టు డబ్బులు చివరి మహిళకు అందించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు కూరపాటి అనంతరాజు, ఎంపిడిఓ చుంచు శ్రీనివాస్ రావు, ఏపిఎం బొమ్మ శ్రీనివాస్ రావు, స్త్రీ టీ షాప్ నిర్వాహకురాలు కె. భవాని తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి...

**- లైసెన్స్ సర్వేయర్‌లు ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతం..**

**- వందనం గ్రామంలో రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్..**



**చింతకాని ప్రభాతవార్త జూన్ 10 :**

నూతన చట్టం భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు... మంగళవారం మండల పరిధిలోని వందనం గ్రామ, పంచాయతీ భవనం ఆవరణలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు... ఈ



సందర్భంగా కలెక్టర్ రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తున్న రిజిస్టర్ల ను పరిశీలించి ఎటువంటి భూ సమస్యలు అధికంగా వస్తున్నాయి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామా కేసులను హై కోర్టు నుంచి అనుమతి రాగానే నిబంధనల ప్రకారం కబ్జాలో ఎవరు ఉన్నారో విచారించి, అర్హుల పేరిట పట్టాలు అందిస్తామని తెలియ జేయాలని అధికారులకు సూచించారు. ఆర్.ఎస్.ఆర్. సమస్యలను విస్తీర్ణం ఉంటే సర్వే చేసి పరిష్కరించాల్సి ఉంటుందని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో అందించే భూ హక్కుల పట్ల ఏదైనా అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ కోర్టుల్లో ఉచితంగా అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని కలెక్టర్ దరఖాస్తుదారులకు తెలిపారు. ప్రతి భూ సమస్యకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని అన్నారు. అసైన్మెంట్ భూముల కొనుగోలు చేసింది పేదలు ఉంటే పట్టాలు జారీ చేస్తామని, లేని పక్షంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం త్వరలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి పేదలకు భూముల పంపిణీకి సిద్ధపడుతోందని అన్నారు. భూములకు దారి సమస్య ఉందని ఒక దరఖాస్తుదారుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, రెవెన్యూ కోర్టులో ఆర్డర్ పాస్ చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సర్వే వేగవంతంగా చేసేందుకు ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ అందించి లైసెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, ప్రస్తుతం సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నామని, త్వరలోనే వీరికి లైసెన్సులు అందించి సర్వే చేస్తామని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేసి అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నామని, మండలాల్లో ఏర్పాటు చేసిన తర్వాత పెద్ద గ్రామాల్లో కూడా గ్రంథాలయాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రెగ్యులర్ గా వచ్చి సలహాలు సూచనలు ఇస్తున్నారా, ఏం పంటలు సాగు చేస్తున్నారు వంటి వివరాలు రైతుల దగ్గర నుంచి కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, నాణ్యమైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ఒక సంవత్సరం పిల్లలను ప్రభుత్వ బడులకు పంపి, పిల్లలలో వచ్చే మంచి మార్పులను గమనించాలని అన్నారు. ఈ పర్యటన లో ఆయన వెంట తహసిల్దార్ కూరపాటి అనంత రాజు, ఆర్ ఐ సోయం రఘు వివిధ శాఖల అధికారులు రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు


# మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలి...

**- మహిళల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణకు ప్రణాళిక..**

**- చిన్న మండవ సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**చింతకాని, ప్రభాతవార్త జూన్ 10:**





మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకంను నిలబెట్టాలని, పారదర్శకంగా ఇసుక రవాణా జరగాలని, ఎటువంటి అక్రమాలు జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా సంఘాలపై ఉన్న నమ్మకంతో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఇసుక పాయింట్ ఏర్పాటు చేసామని, ఇక్కడ ఎటువంటి అవకతవకలు అక్రమాలు జరగడానికి వీలు లేదని అన్నారు. కూపన్ ఆధారంగా మాత్రమే ఇసుక పాయింట్ నుంచి ఇసుక తరలింపు జరగాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు ఇసుక పోతుంది, ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తున్నారా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఇ సుక కూపన్ లను, చెరువు వద్ద లోడ్ అవుతున్న ట్రాక్టర్ వద్ద ఉన్న కూపన్ ను కలెక్టర్ పరిశీలించారు. లోడింగ్ కు ఎంత డబ్బు ఖర్చు అవుతున్నది అడిగి తెలుసుకున్నారు. జేసిబి లను అనుమతించడానికి వీలు లేదని అన్నారు. ఇసుక పాయింటు వద్ద 10 రోజుల్లో చెక్ పోస్ట్ వంటిది మహిళలు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఇసుక పాయింట్ వద్ద త్రాగుబోతుల సమస్య ఎక్కడ వచ్చినా వెంటనే తహసిల్దార్, పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇసుక పాయింట్ నిర్వహణ బాధ్యతలను మహిళా సమాఖ్య లకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. స్త్రీ టీ స్టాల్, జిరాక్స్ సెంటర్ వంటి వినూత్న వ్యాపార యూనిట్లు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. చిన్న మండవ గ్రామంలో జరుగుతున్న నివేదిక వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కూడా మహిళా సంఘాల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణ అవకాశాలు పరిశీలించాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు కె. అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, సింధు గ్రామ సమాఖ్య సభ్యులు బేబీ రాణి, లక్ష్మీ, ఇందిరా, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు సహాయ ఉపకరణముల కోసం 18లోగా దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి**

**ఖమ్మం, జూన్ 10, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులు 20242025 సంవత్సరమునకు గాను శారీరక వైకల్యము, బధిరులు, అంధులకు సహాయార్థం రెట్రోఫిట్టెడ్ మోటరైడ్ వెహికిల్స్, బ్యాటరీ వీల్చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్, బ్యాటరీ మిని ట్రేడింగ్ ఆటో వెహికిల్స్, హైబ్రిడ్ వీల్చైర్స్ ఆటాచ్మెంట్ వీల్చైర్స్, ల్యాప్టాప్స్, ట్యాబ్స్, 5జీ స్మార్ట్ ఫోన్స్, మూడు చక్రముల ట్రై సైకిల్స్, సాధారణ వీల్చైర్స్, చంక కర్రలు, చేతి కర్రలు, హియరింగ్ ఎయిడ్స్ సంబంధించిన సహాయ ఉపకరణముల పంపిణీ కొరకు ప్రభుత్వ వెబ్సైట్ నందు ఈ నెల 18 వరకు సంబంధిత అన్ని ధృవపత్రములతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకొన్న ఆన్లైన్ ధరఖాస్తు ఫారము, ఇతర ధృవపత్రములు జతపరిచి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయము, రూం నెంబర్ ఎస్ 31, కలెక్టరేట్, ఖమ్మం నందు సమర్పించాలని సంక్షేమ అధికారి అన్నారు. జిల్లాలోని దివ్యాంగులు ఇట్టి ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరములకు జిల్లా సంక్షేమ అధికారి, సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము, (కలెక్టరేట్), వి.వి.పాలెం, ఖమ్మం నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# ఖమ్మం నుంచే బహుజన రాజకీయ ఉద్యమం

**- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెల్లడ**

**- ఖమ్మంలో కమ్మ రెడ్ల కెనా పదవులు ?**

**- అన్ని రంగాల్లో బీసీలకు సముచిత స్థానం దక్కాలి**

**- బిసి సదస్సులో తీన్మార్ మల్లన్న**

**ఖమ్మం జూన్ 10, ప్రభాతవార్త :**

ఖమ్మం నుంచే బహుజన రాజకీయ ఉద్యమం చేపడతామని, బీసీలకు సముచిత స్థానం దక్కేవరకు తమ ఉద్యమం కొనసాగుతుందని అందుకు అన్ని సామాజిక వర్గాలు కలిసికట్టుగా రావాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. ఎంబి గార్డెన్లో పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ బహుజన రాజ్యాధికార సదస్సు పొడకండి రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ..ఖమ్మంలో కమ్మ, రెడ్ల సామాజిక వర్గానికి తరతరాలుగా పదవులు వస్తున్నాయని, అత్యధిక జనాభా కలిగిన బీసీలకు పదవులు రాకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 60 శాతం గా ఉన్న బీసీలకు నేటి వరకు కూడా శాసనసభకు రాజ్యసభకు వెళ్లకపోవడం బాధాకరమని . ఇక్కడ ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కమ్మరెడ్ల పార్టీలో కావటం వల్ల ఇంత నష్టం జరిగింది అని అన్నారు .. అందుకే బహుజన రాజకీయ ఉద్యమం ఖమ్మం నుంచే ప్రారంభం ఇస్తామని, రానున్న ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుండి ఎమ్మెల్యే, ఎంపీగా గెలిపించుకొని తీరుతామని సవాలు విసిరారు . బీసీలకు దక్కల్సిన 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని బీసీ



సామాజిక వర్గాలకు అన్ని రంగాలలో సముశిత స్థానాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఆది నుండి నేటి వరకు బీసీల రాజ్యంలోనే ప్రజల బతుకులు మారాయని కానీ అగ్రకుల రాజ్యంలో దళిత బహుజన జాతులు ఆత్మగౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చింది అని అన్నారు . అన్ని సమస్యలకు పరిష్కారం బహుజన రాజ్యమే అని చెప్పారు . ఖమ్మం ప్రజలు చైతన్యవంతమైన ప్రజలని బహుజన రాజ్య ఉద్యమం ఇక్కడి నుంచే ప్రారంభం కావాలి అని చెప్పారు . ఈ కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు డి రాజారామ్ యాదవ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, బీసీ టు స్టేట్ ప్రజెంట్ సుంకర శ్రీను, బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఒట్టే జానయ్య యాదవ్ , ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య, మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ, ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్, ఎల్ హెచ్ బి ఎస్ నాయకులు భద్ర నాయక్, పెళ్లూరి విజయ్ కుమార్, పి ఆర్ దేవి, టీవీ రాజు, పల్లెపు సోమరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు .

# యువ న్యాయవాదులకు హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలి

**- హోం సెక్రటరీ, లా సెక్రటరీకి ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ అధ్యక్షుడు దిలీప్ వినతి పత్రం అందజేత**

**ఖమ్మం లీగల్, జూన్ 10 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో 2019 తర్వాత ఎన్రోల్మెంట్ అయిన యువ న్యాయవాదులకు ఇప్పటికీ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు జారీ కాకపోవడం ఆందోళనకర అంశమని ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ జాతీయ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్ చౌదరి అన్నారు. సెక్రటేరియట్ లో న్యాయశాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతికి ఆయన మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 తర్వాత న్యాయవాదులుగా చేరిన వారు గత ఏడు సంవత్సరాలుగా హెల్త్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని, వెంటనే వారికి కార్డులు జారీ చేయాలని కోరారు. ఢిల్లీ ప్రభుత్వం ఆద్వర్యంలో నడుస్తున్న "అడ్వకేట్స్ వెల్ఫేర్ స్కీమ్" మాదిరిగా తెలంగాణలో కూడా మెడిక్లెయిమ్ మరియు టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ మోడల్లో 5 లక్షల మెడికల్ ఇన్సూరెన్స్ తోపాటు, న్యాయవాది మృతిచెందిన సందర్భంలో వారి నామినీకి 10 లక్షల రూపాయల టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ కల్పిస్తున్నారని తెలిపారు. హెల్త్ ఇండియా ఇన్సూరెన్స్ గిశితి సర్వీసెస్ సంస్థను సంప్రదించి తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ కూడా ఇలాంటి పథకాన్ని స్వీకరించాలని సూచించారు. అనంతరం హోం సెక్రటరీతోనూ భేటీ అయిన దిలీప్, 35 తీవిళీళీ నోటీసు కి సవరణలు, 7 సంవత్సరాలనుండి 3 సంవత్సరాల లోపు నేరాలకు కుదించాలని, 3 నుంచి 7 ఏళ్ల కేసెస్ కి 35(3) రిమాండ్ తప్పని సరి చెసి బాధితులకి న్యాయం చేసే విధం గా సవరించాలని కోరారు. 197వ న్యాయ సంఘం నివేదిక ప్రకారం 50 టెన్యూర్ పీపీ పోస్టు కి నియామకాల్లో మార్పులు చేపట్టాలని కోరారు. న్యాయ శాఖ కార్యదర్శి ఈ వినతిపత్రాన్ని సానుకూలంగా స్పందించారని దిలీప్ చౌదరి ప్రకటనలో తెలిపారు.

# ఫీజుల దోపిడీని అరి కట్టెలు చట్టం తేవాలి

**- ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాకు యూనివర్సిటీ రాలేదు**

**- స్కాలర్షిప్, రియంబర్స్ మెంట్కై గోంతేతలని తీన్మార్ మల్లన్నకు పిడిఎస్యూ వినతి**

**ఖమ్మం విద్యా విభాగం జూన్10, ప్రభాతవార్త:**


ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లా కేంద్రం గా ప్రభుత్వ జెనరల్ యూనివర్సిటీ ఏర్పాటు పై మరియు జిల్లా లో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థల లో అధిక ఫీజుల దోపిడీ పై, బస్సు పాస్ ల పెంచిన చార్జీలు తాగించాలని, పెడింగ్ లో ఉన్న 8000వేల కోట్ల స్కాలర్షిప్, రియంబర్స్ మెంట్ కై గోంతేతలని దళిత విద్యార్థుల పై అనుచిత వాక్యాలు గురుకుల సెక్రటరీ చేసిన అలుగు వర్షిణి విషయం పై అసెంబ్లీ సాక్షిగా చర్చించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ గురుకులను రద్దు ను వ్యతిరేకించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసన సభ్యులు తీన్మార్ మల్లన్న కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం జిల్లా కేంద్రంగాఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువులు, జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీలతో పాటు ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గత ఐదేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ రాకపోవడంతో డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే ఆర్థిక స్థోమత లేక పీజీ ఇతర వృత్తివిద్య కోర్సుల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత విద్యలో అడ్మిషన్ పొందలేక విద్యార్థుల విలువైన జీవితాలను నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు రాష్ట్ర ఎస్సీ గురుకు లాల సెక్రటరీ చేసిన వాక్య ల పై చర్యలు తీసుకునేలా రాష్ట్ర వ్యాప్తంగా12 ఎస్సి గురుకుల లో రద్దు చేసిన ఇంటర్మీడియట్ విద్యను కొనసాగించేలా ఖమ్మం జిల్లా కేంద్రం గా ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసేలా విద్యార్థులకు బస్సు పాస్ లు ఉచితంగా ఇచ్చేలా రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా అధిక ఫీజులు వసూళ్ల కు పాల్పడుతున్నా విద్యాసంస్థల రద్దు చేసేలా పెడింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ విడుదల కై ఇ సమస్య ల పరిష్కారం కై ప్రభుత్వం పై అసెంబ్లీ సాక్షి గా డీమాండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు వినయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# గౌడ ఆత్మగౌరవ సభను విజయవంతం చేసిన బాలసానికి సన్మానం

**రఘునాథపాలెం జూన్ 10 ప్రభాతవార్త:**

రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని ముందుండి తగిన సలహాలు సూచనలు ఇస్తూ ఎప్పటికప్పుడు గౌడ సోదరుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయడానికి పెద్దన్న పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ గౌడ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం రావడానికి ముఖ్య కారకులు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కారకులన్నారు ఆయన కృషి వల్లే గౌడ సంఘం కమిటీ వచ్చిందన్నారు ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం గౌడ సంఘం నాయకులు బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్ , మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మరియు బండి నాగేశ్వరావు గౌడ్ మాజీ సర్పంచి వేపకుంట్ల మరియు సంపెట వెంకటేశ్వర్లు గౌడ్ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు సింగం జనార్దన్ గౌడ్ లీగల్సేల్ జిల్లా నాయకులు సింగం సత్తయ్య గౌడ్ మడి కంటి కృష్ణ గౌడ్ ఉపేందర్ గౌడ్ రడం సురేష్ గౌడ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు



## వలసగ్రామం రేగులగండికి కరెంటు ఏర్పాటుచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :



మండలంలోని వలస ఆదివాసీ గ్రామం రేగులగండికి కరెంటు ఏర్పాటుచేయాలని కోరుతూ మణుగూరు మండల సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్‌శాఖ ఏఈని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, గుండి భీమయ్య, గుండి రమేష్, కారం జోగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన నీళ్లబోరు ప్రారంభం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :



మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్‌లోని చర్చి ప్రాంతంలో జీబీఎం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన నీళ్లబోరును మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తరుణ్‌రెడ్డి, గాండ్ల సురేష్, బొజ్జా త్రిమూర్తులు, వెంకటేశ్వర్లు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫీవర్ సర్వే

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో లంకమల్లారం గ్రామంలో మంగళవారం ఫీవర్‌సర్వే నిర్వహించారు. అనంతరం వైద్యసిబ్బంది గ్రామస్తులకు సీజనల్‌వ్యాధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, సుమ, శైలజ, భవానీ తదితరులు పాల్గొన్నారు.

**- అమ్మమాట..**

మణుగూరు మున్సిపాలిటీలోని శేషగిరినగర్-1, 2, బండారిగూడెం-1, చేపలమార్కెట్ ఏరియా అంగన్‌వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం అమ్మమాట అంగన్‌వాడీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జయలక్ష్మి, సూపర్వైజర్ సుశీల, టీచర్లు లక్ష్మీకుమారి, లక్ష్మి, స్వాతి, నిర్మలారాణి, వైద్యసిబ్బంది రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బీటీపీఎస్ రైల్వేపనులు అడ్డుకున్న గాంధీనగర్‌వాసులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :



మా గ్రామప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌వాసులు బీటీపీఎస్ రైల్వే నిర్మాణ పనులను అడ్డుకున్నారు. మాగ్రామానికి ఒకవైపు ఓసీ-4 గనిలో బ్లాస్టింగ్‌లు, మరోవైపు కట్టువాగు, ఇంకోవైపు కొత్తగా బీటీపీఎస్ రైల్వే పనులు చేపడుతున్నారని, వర్షం వస్తే మా గ్రామానికి వరదముంపు, బ్లాస్టింగ్ జరిగితే దుమ్మూధూళి వస్తాయని, మమ్ములను సురక్షిత ప్రాంతానికి తరలించే విధంగా అధికారులు న్యాయం చేయాలని కోరారు. అప్పటివరకు మా గ్రామంలో బీటీపీఎస్ రైల్వే పనులు జరగనివ్వమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం హర్షం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :



ఇటీవల రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రిపదవి ఇవ్వడంపట్ల మణుగూరు మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు కురం రవి, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు ఐతనబోయిన సతీష్, కురం వీరన్న, టి.వెంకటేశ్వర్లు, రాములు, రాఘవులు, ఆముదాల నాగేశ్వరరావు, ముత్తులింగం, చెన్నయ్య, నారాయణ, కృష్ణ, వినోద్, శ్రీశైలం, ప్రశాంత్, అశోక్, కార్తీక్, వెంకటేష్, గురుమూర్తి, వీరయ్య, రాంబాబు, నాగులు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## పీవీకాలనీలో పోలీస్‌కంట్రోల్‌రూమ్‌ను పునరుద్ధరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకలనీలో పోలీస్‌కంట్రోల్‌రూమ్‌ను పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం (టీబీజీకేఎస్) బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరుసీఐ పాటి నాగబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల పీవీకాలనీలో వరుసదొంగతనాలు జరుగుతున్నందున సింగరేణి కార్మిక కుటుంబాలు భయాందోళనల చెందుతున్నారని, చోరీలను అరికట్టేందుకు గస్తీపెంచి పెట్రోలింగ్ నిర్వహించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, హరీష్, రమేష్‌బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## వాసవీక్లబ్ అన్నదానం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :




మణుగూరు అమ్మానాన్న వృద్ధాశ్రమంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ల రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్, బొగ్గవరపు అంజలి, బండారి నర్సింహారావు, చిట్టూరు శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :



మండలం మణుగూరు, సమితిసింగారం గ్రామాల్లో మంగళవారం తహశీల్దార్ అద్దంకి నరేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో 131 ధరఖాస్తులు స్వీకరించినట్లు తహశీల్దార్ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో జాబ్‌మేళా నిర్వహించాలి

**- సింగరేణి జీఎం(కోఆర్డినేషన్)కు ఐఎఫ్‌టీయూ వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :



మణుగూరు ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహించాలని, ఈపీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జీఎం(కోఆర్డినేషన్) ఎస్డీ మహబూబ్‌సుబానీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానంలో కూనంనేనికి ఊరట..

**- ర్యాలీ నిర్వహించిన సిపిఐ..**

ఇల్లందు అర్బన్, జూన్ 10, ప్రభాతవార్త:



కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు న్యాయస్థానంలో ఊరట లభించింది. మంగళవారం సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో కూనంనేనిపై హైకోర్టులో వేసిన కేసు కొట్టివేయడాన్ని హర్షిస్తూ పాత బస్టాండ్ వద్ద నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నేత సారయ్య మాట్లాడుతూ 2023 నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అపూర్వ విజయాన్ని అందిస్తే, ప్రజల విశ్వాసాన్ని అపహాస్యం పాలు చేయాలని కొందరు ప్రయత్నించారన్నారు. ప్రజాభిమానం పక్షానే న్యాయం నిలబడుతుందన్న నానుడి నిజం చేస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కమ్యూనిస్టు వ్యతిరేకులను భంగపాటుకు గురి చేసిందన్నారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో కూనంనేనికి మరో విజయం దక్కిందని, 2023 ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన కూనంనేని సాంబశివరావుకు నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారని గుర్తు చేశారు. కూనంనేని ప్రజాభిమానం ముందు నిలబడలేక ఎన్నికల్లో చతికిలబడిన కొందరు ఎన్నికల అఫిడవిట్ లో తప్పుందని న్యాయస్థానాన్ని ఆశ్రయించారని, సుదీర్ఘ విచారణ తర్వాత న్యాయస్థానం కూనంనేనిపై దాఖలైన పిటిషన్ ను కొట్టివేస్తూ ఈనెల 9న, తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, టిజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు నూనె శ్రీనివాస్, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, మాషం భూషణం, దాట్ల వెంకటేశ్వర్లు, పి. యుగేందర్, మంచాల వెంకటేశ్వర్లు, బొల్లేద్దుల శ్రీనివాస్, పైడి రాజు, గుడిపెల్లి భాస్కర్, ఓరం శ్రీనివాస్, ఆలేం రాఘవేంద్రరావు, దీన్ దయాల్, మసూద్ ఆలి, రాము, చిక్కా శ్రీనివాస్, మురహరి, గాదే పాపారావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## తులకు భరోసా కల్పించడమే భూ భారతిఖి లక్ష్యం..

**- అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్**

కరకగూడెం, ప్రభాతవార్త:

దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించడానికి ఖిభూ భారతి చట్టంఖి రూపొందించబడిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం మండలంలోని మోతె గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు భరోసా కల్పించడమే ఈ నూతన చట్టం లక్ష్యమని, గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా గతంలో రిజిస్ట్రేషన్ లేని సాదా బైనామాలను క్రమబద్ధీకరించడం, వారసత్వ భూముల సమస్యలను తీర్చడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. భూ రికార్డుల్లో తప్పుల సవరణ, మ్యూటేషన్ సమస్యలను పరిష్కరించేందుకు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలో అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలియజేసారు.అలాగే సుమారు 60 సంవత్సరాల నుండి అసైన్డ్ భూములను సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వాటికీ పట్టాలి ఇప్పించి తమకు హక్కులు కల్పించాలని గ్రామస్థులు వేడుకోగా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్తామని వారి నుండి అడిషనల్ కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. రెవిన్యూ సదస్సులు పారదర్శకంగా నిర్వహించి భూ భారతి చట్టం యొక్క లక్ష్యాలు, దాని అమలు ప్రక్రియ, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కరకగూడెం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఖిమోడల్ ఇందిరమ్మ ఇంటినిఖి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ వట్టం ముత్తయ్య,ఆర్ఐ కృష్ణ ప్రసాద్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల ఇంటర్వ్యూలు..

ఇల్లందు అర్బన్, జూన్ 10, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం. కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల యల్ ఎస్పిల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగులకు మంగళవారం జియం కార్యాలయంలో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటూ జియం రామస్వామి, సిహెచ్పి ఇంచార్జ్ క్రిస్టఫర్ మాట్లాడుతూ ఇల్లందు సెక్యూరిటీ డిపార్టుమెంట్ నుండి కారుణ్య నియామకాల యల్.యస్.పి కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, ఏరియా వర్క్ షాప్ డిజియం నాగరాజు నాయక్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, క్లర్క్లు రామకృష్ణ, అపర్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి వద్ద సిల్ట్ తొలగింపు

ఇల్లందు టౌన్, జూన్ 10, ప్రభాతవార్త:



100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ ఆదేశాల మేరకు మంగళవారం 2వ వార్డు సత్యనారాయణపురం బ్రిడ్జి వద్ద జెసిబితో సిల్ట్ ను తొలగించారు. ఈ కార్యక్రమం శానిటేషన్ ఇన్స్పెక్టర్ లాల్య, మాజీ వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాన్స్ పోటీల పాంప్లెట్స్ ఆవిష్కరణ..

ఇల్లందు, జూన్ 10, ప్రభాతవార్త:



డాన్స్ మాస్టర్లు బాల, సాయి ల జ్ఞాపకార్థం వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 14న జెకె కాలనీలోని సిఈఆర్ క్లబ్ లో జరగనున్న 2 తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీల పాంప్లేట్స్ ను మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిఎస్పి ఎన్. చంద్రభాను చేతుల మీదుగా వారి కార్యాలయాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తోటి డాన్స్ మాస్టర్ల జ్ఞాపకార్థం డాన్స్ మాస్టర్లు కడారి వెంకటేష్, అరుణ్ కుమార్ లు 2 తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రస్తుత సమాజంలో యువత వారి సొంత తెలివితేటలతో ఎదగాలని కోరారు. యువత చెడు వ్యాసనాలకు బానిక కాకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. యువత గంజాయి, మాదాక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని కోరారు. కాగా ఈ డాన్స్ పోటీలకు ఢీ విన్నర్ జాను లిరి ముఖ్య అతిథిగా వస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఈసం లక్ష్మణ్, డాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## పోల్ టాక్స్ రద్దు చేయాలని కోరంకు వినతి..



ఇల్లందు టౌన్, జూన్ 10, ప్రభాతవార్త:

మూడు దశాబ్దాలుగా ఇల్లందు, పట్టణ మండల ప్రాంతాలలో కేబుల్ టీవీ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన ప్రసారాలను అందిస్తున్నామని, కానీ ఈ మధ్యకాలంలో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ పోల్ టాక్స్ లు వసూలు చేస్తున్నారని, దాన్ని రద్దు చేయాలని మంగళవారం కేబుల్ టీవీ ఆపరేటర్లు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. కేబుల్ టీవీ రంగం ద్వారా ఎంతోమంది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, మారుతున్న కాలానికి అనుగుణంగా తమ కేబుల్ సేవలను సైతం మార్పు చేసుకుంటూ వస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడు లేని విధంగా ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యుత్ శాఖ అధికారులు కావాలని కేబుల్ ఆపరేటర్ల పై బలవంతంగా పోల్ టాక్స్ లను వసూలు చేస్తున్నారని తెలిపారు. వినియోగదారులకు వినోదాన్ని పంచేందుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కానీ కార్పొరేట్ సంస్థలు ఈ రంగంలోకి ప్రవేశించి తమ జీవితాన్ని ఆగమ్య గోచరంగా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల తీరుతో పేదల వినోదాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే కేబుల్ ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్లు అనిల్, రాములు, కుటుంబరావు, వేణు, బాల, వెంకటేష్, నాగేశ్వరరావు, కిరణ్, మహేష్ తదితరులు ఉన్నారు.

## ఇల్లందులో పర్యటించిన సింగరేణి డైరెక్టర్



ఇల్లందు అర్బన్, జూన్ 10, ప్రభాతవార్త:

ఇల్లందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండీ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, జియం (క్వాలిటీ) కనకయ్య మంగళవారం పర్యటించారు. ఇల్లందు ఏరియాలోని జెకె5 ఓసీ, నూతన జెకె కోల్ మైన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. జెకె ఓసీ పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఎస్ఓటూ జియం రామస్వామి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నారు. బొగ్గు నాణ్యత సామర్థం పెంచే జి.13 బొగ్గు ఉత్పతి అయ్యేలా చూడాలని, ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని సూచించారు. అనంతరం జెకె కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాలను పరిశీలించి రివ్యూ చేపట్టారు. నూతన ఓసికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేసి బొగ్గు రవాణా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జెకె కోల్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ. కృష్ణ మోహన్ రావు, కోయగూడెం పిఓ గోవింద రావు, అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం అనునిత్యం పోరాడేది: సిఐటియు

దమ్మపేట, జూన్ 10 ప్రభాతవార్త:

కార్మిక హక్కుల కోసం అనునిత్యం పోరాడేది సిఐటియు అని సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ అన్నారు. మంగళవారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటియుసి నుండి సిఐటియులో చేరగా వారిని సాదరంగా సిఐటియు లోకి ఆహ్వానించారు. అనం పద్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ మినీ టీచర్స్ సమస్యలపై అలుపెరగని పోరాటాలు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించమని అనేక విజయాలు కార్మికులకి సాధించడం జరిగిందని అన్నారు. అనేక దశాబ్దాలుగా ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా కేంద్రంలో పాలకప్రభుత్వాలు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయని అన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే అంగన్‌వాడీలకు ఈపీఎఫ్, ఈఎస్ఐ ల ను నూతన కోడ్‌లో అనుమతించకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. అంగన్వాడి ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కార్మిక చట్టాలు



పగడ్బంధీగా అమలు చేయాలని లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని జ్యూలై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, కనీస వేతనం రూ.26 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, అంగన్వాడి మండల నాయకురాలు సూరమ్మ, జ్యోతి, భద్రమ్మ, సుజాత, జయ, కృష్ణవేణి, రామ తులసి, రజిని, సరోజినీ, నాగమణి సీత, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిపోనుండి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక సర్వీస్‌లు

**- కరపత్రం ఆవిష్కరించిన డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, సిఐ నాగరాజు**

అశ్వారావుపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:



సత్తుపల్లి డిపో నుండి ఆంధ్రా లోని అయిదు పుణ్యక్షేత్రాలకు బస్ సర్వీస్ సౌకర్యం కల్పించామని, ఈ సర్వీస్ ఈ నెల 27 నే ప్రారంభం అవుతుందని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం అశ్వారావుపేట బస్ స్టాండ్ లో ఈ సర్వీస్ కు చెందిన ప్రచార కరపత్రాలను స్థానిక సీఐ నాగరాజు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ సత్తుపల్లి డిపో నుండి 5 పుణ్యక్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక డీలక్స్ బస్సు ను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ సర్వీస్ ఈ నెల 27 శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు సత్తుపల్లి నుండి బయలుదేరి ఐదు పుణ్యక్షేత్రాలను దర్శింప చేసుకుని అదే రోజు రాత్రి 10 గంటలకు తిరిగి సత్తుపల్లి చేరుకుంటుందని అన్నారు. ముందుగా సత్తుపల్లి నుండి బయలుదేరి ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా,జంగారెడ్డిగూడెం మండలం లోని మద్ది ఆంజనేయస్వామి ఆలయం, తరువాత ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయం, కోనసీమ తిరుపతిగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తో పాటు పెనుగొండ లోని కన్యకా పరమేశ్వర మాత ఆలయం, చిన్న తిరుపతిగా పేరుందిన దివ్య పుణ్యక్షేత్రం ద్వారక తిరుమల పుణ్యక్షేత్రాలను దర్శింప చేయనున్నట్లు ఆమె వివరించారు. ఈ ఐదు పుణ్యక్షేత్రాలు దర్శించుకునేందుకు డీలక్స్ బస్సు చార్జీ పెద్దలకు రూ. 1000 లు, పిల్లలకు రూ.500 లు రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె ప్రకటించారు. దేవాలయాలలోని ఇతర టికెట్ లు మరియు ఇతర ఖర్చులు భక్తులే భరించాలి అని ఆమె అన్నారు. మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ ఆనందరావు, కంట్రోలర్ ఎన్‌వీఎస్ రావు, రిటైర్డ్ డ్రైవర్ కేవీ రావు( కంభంపాటి వెంకటేశ్వరరావు) లు పాల్గొన్నారు.

## నాగ సీతారాములకు యాదవ సంఘం శుభాకాంక్షలు

దమ్మపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ఆ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు నాగ సీతారాములు నియమితులైన సందర్భంగా దమ్మపేట మండల యాదవ సంఘం నాయకులు ఓ ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన నాగ సీతారాములు చాలాకాలంగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్నారనీ,ఆయనకు పార్టీ ఇచ్చిన గుర్తింపు గాను తమకు గర్వకారణంగా ఉందని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలకు ఆయన ఎదగాలని ఆకాంక్షిస్తున్నామని అని వారు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో యాదవ్ సంఘ నాయకులు జోనుబోయిన శ్రీనివాసరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, మారబోయిన హరిబాబు, యర్రగొర్ల రాధాకృష్ణ, చక్రాల మల్లేశ్వర రావు, రాసూరి వేణుగోపాలరావు, నూనె శ్రీనివాసరావు, యార్రగొర్ల రాంబాబు, సాయిల నరసింహారావు, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, అడ్వకేట్ భవాని కృష్ణ, జోనుబోయిన ప్రశాంత్, ఏలీకే వసంతరావు, గుర్రం మల్లయ్య, చక్రాల కృష్ణ, పాకనాటి శ్రీను, తాళ్ల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ముష్టిబండలో రెవెన్యూ సదస్సు

దమ్మపేట, జూన్ 10, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరంచేందుకు ఈ సదస్సులను చేపట్టింది. ఈ సదస్సులో తహశీల్దార్ భగవాన్‌రెడ్డి పాల్గొని పరిశీలించారు. రైతులు తమ భూ సమస్యలకు నిర్దేశించబడిన దరఖాస్తుఫారంలో దరఖాస్తు చేసుకొని వాటి పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులో అధికారులకు అందజేశారు. ఈ క్రమంలో పలువురు అధికారులకు సమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను సమర్పించడం జరిగింది.

## డివిజన్‌ల నిర్మాణంలో తప్పులను సరిచేయాలి

**- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సెక్రటరీకి వినతి**

అశ్వారావుపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:

మున్సిపాలిటీ డివిజన్లో నిర్మాణ మార్పులు చేర్పులు గురించి మున్సిపాలిటీ కార్యాలయంలో సెక్రటరీకి మంగళవారం బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ డివిజన్లు నిర్మాణలో ఉన్న తప్పులు తడకలను, సరిచేసి భవిష్యత్తులో ప్రజలకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా మార్పులు చేయాలని ప్రధానంగా పేరాయగూడెం పంచాయతీ మున్సిపాలిటీగా ఏర్పడి అశ్వారావుపేటలో కలిసిందని అక్కడ ఏర్పడిన డివిజన్‌ల నిర్మాణంలో గందరగోళం ఉందని తెలిపారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా ఎక్కడ ఏ



అవకతవకలు ఉన్న సరిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మున్సిపాలిటీ నిర్మాణాన్ని నెలకొల్పాలని, అలాగే పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని వినతి పత్రంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ ప్రతినిది యుఎస్ ప్రకాష్ రావు, పార్టీ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## ఘనంగా హిందు సామ్రాజ్య దినోత్సవం

దమ్మపేట, జూన్ 10 ప్రభాతవార్త:



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు నల్లపు శివకుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రం దమ్మపేటలో మంగళవారం హిందూ సామ్రాజ్య దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక శ్రీ మర్రి భక్తాంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శివాజీ మహారాజు హిందూ రాజ్యస్థాపనకై అహర్నిశలు శ్రమించిన కార్యదీక్షుడు అన్నారు. శివాజీ మహారాజు లో దేశభక్తి, దైవభక్తి సమ్మిళతమ్ముకలె హిందూధర్మ రక్షకుడిగా, యుద్ధశిక్షణలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ మహారాజు భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు అని. 27 ఏళ్ళపాటు మొత్తం 272 యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన ఛత్రపతి శివాజి మహారాజు. కొండలపైన ఆ రోజుల్లోనే ఉన్నత సాంకేతిక విలువలతో శత్రు దుర్భేధ్యమైన దాదాపు 300 కోటలను నిర్మింపచేయడంలో, శక్తివంతమైన నావికాదళాన్ని నిర్మించడంలో ప్రపంచ ఖ్యాతి పొందారని అన్నారు. శివాజీ మహారాజు మరణం తర్వాత కొడుకు శంభాజీ రాజ్యాన్ని చేపట్టి మొఘలులను సమర్థవంతంగా ఎదుర్కొని పరిపాలించాడు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు అప్పారావు, దారా నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉడతనేని విశ్వేశ్వరరావు, పసుమర్తి రామభద్రం, పానకాల సత్యనారాయణ, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా మాధవరావు, కందిమళ్ళ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

**- శాస్త్రవేత్త నాగాంజలి**

అశ్వారావుపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:

పంటల సేధ్యంలో రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట శాస్త్రవేత్త డాక్టర్ నాగాంజలి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఖమ్మంపాడు లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే నాగాంజలి మాట్లాడుతూ పంటల సేద్యంలో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, తద్వారా భూసారం పెరుగుతుందని వివరించారు. అధిక రసాయనిక ఎరువుల వాడకం ద్వారా భూసారం తగ్గిపోతుందని హెచ్చరించారు. ప్రతి ఏడాది పంట మార్పిడి చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, చెట్లను పెంచడం, పర్యావరణం కాపాడటం, నీటిని ఆదా చేసే పద్ధతులు గురించి రైతులకు వివరించారు. డాక్టర్ పి చరాన్సీ రాణి మాట్లాడుతూ నేల సారాన్ని పెంచడంలో అపరాల ప్రాముఖ్యత వివరించారు. అపరాల సాగు, రకాలు మరియు పురుగుల తెగుళ్ళ నివారణ గురించి వివరించారు. గ్రామంలో పంటల వైవిద్యం చూపించినందుకు రైతులను అభినందించారు. అలాగే ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ ప్రాముఖ్యత తెలియజేశారు. వ్యవసాయ విస్తరణ అధికారి షకీరా భాను ఫార్మర్ రిజిస్ట్రేషన్ పద్ధతి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాడు, కోయ రంగపురం రైతులు, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు, పంచాయితీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాల పట్ల రైతులు తస్మాత్ జాగ్రత్త

- అపరిచిత వ్యక్తుల వద్ద కొనుగోలు చేసి నష్టపోవద్దు
- విత్తనాల ఎంపిక, కొనుగోలులో జాగ్రత్తలు పాటించండి
- లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలి
- డీలర్ల నుండి విధిగా రసీదులను పొందాలి
- సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు, ఏవో బి.తారా దేవి



**కామేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రైతులు నకిలీ విత్తనాల అప్రమత్తంగా ఉండాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ ఈ సందర్భంగా కోరారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దని కోరారు. తప్పనిసరిగా తెలంగాణ ప్రభుత్వం వారిచే లైసెన్స్ జారీ చేయబడిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తగిన రసీదులు విధిగా తీసుకోవాలని అవగాహన కల్పించారు. విత్తనాలను కొను గోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని, విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లే బుల్ వివరాలు, తయారీ తేదీ, ముగింపు తేదీ , లాట్ నంబర్ వివరాలను చూసి కొనుగోలు చేసుకోవాలని, అడ్వాన్స్ బు కింగ్ ల కోసమని గ్రామాల్లో తిరుగుతూ ప్రలోభాలకు గురి చేసే అపరిచిత వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాలను కొను గోలు చేయరాదని కోరారు. మిరప విత్తనాల లో వైరస్ ను తట్టుకునే రకాలు మూడు సం వత్సరాల పంట కాలం ఉన్న రకాలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేనందున అవి అమ్మే వారి పట్ల తగిన జాగ్రత్త లను పాటించాలని, బిటి 3 హెర్బిసైట్ టోలరెంట్ పత్తి విత్త నాలను అపరిచిత వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి మోస పోవద్దని,అలాంటివి సాగు చేయడం నేరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ గాదె నాగయ్య,రైతులు మద్దినేని నరసింహారావు,నల్లమోతు రవి,నల్లమోతు రంగారా వు,నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సమగ్ర రక్షణ కోసమే అంగన్వాడీ బాట

**కొణిజర్ల జూన్ 10 ప్రభాతవార్త:**

చిన్నారి పిల్లల సమగ్ర రక్షణ కోసమే అంగన్వాడీ బాట ప్రధాన లక్ష్యం అని స్థానిక కొణిజర్ల మండలం ఏసిడిపిఓ ఉషారాణి అన్నారు. మంగళవారం తనికెళ్ల గ్రామంలో అమ్మ మాటఅంగన్వాడీ బాట కార్యక్రమాన్ని తల్లులు, పిల్లలతో అంగన్వాడీ కి ఆహ్వానించి సెల్ఫీ కార్యకారమమును ఏసిడిపిఓ ఉషారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల పిల్లల తల్లిదండ్రులు వారి వారి 36 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ లో చేర్పించడం ద్వారా వారికి ఆటలు,పాటల,చదువుల సమగ్ర రక్షణ అభివృద్ధి కి తోడ్పడుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రములో ఉండే ఆట వస్తువులు, వర్కు బుక్స్ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ డి.రాజ్యలక్ష్మి , ప్రాథమిక పాఠశాల




ప్రధానోపాధ్యాయురాలు శైలజ , అంగన్వాడీ టీచర్లు ఝాన్సీ, కళావతి, పిచ్చమ్మ, ఆయాలు, పిల్లలతోపాటు తల్లులు, తండ్రులు పాల్గొన్నారు.

## అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తొలగించాలని ఎంపీడీవోకు వినతి

- విచారణలో తేలితే అనర్హులను తొలగిస్తాం: ఎంపీడీవో

**కారేపల్లి జూన్ 10 ప్రభాతవార్త :**

ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో అనర్హులకు ఇల్లు మంజూరయ్యాయని వారిపై విచారణ నిర్వహించి తొలగించాలని కోరుతూ మంగళవారం వెంకటయ్య తండా కు చెందిన పలువురు ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రకటించిన 11 మంది అర్హుల జాబితాలో అర్హులమైన మమ్మల్ని కాదని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అనర్హులైన ఐదుగురు వ్యక్తులకు వ్యక్తులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని తెలిపారు. ప్రకటించిన జాబితాలో ఐదుగురికి సంబంధించి ఇల్లు ఎలా మంజూరయ్యాయని అన్నారు. ఈ విషయమై ఎంపీడీవో సమగ్ర విచారణ చేసి అర్హులైన వారికి ఇల్లు మంజూరు అయ్యేలా చూడాలని బాధితులు బానోత్ వద్య లావుడియా కనికి గుగులోతు దేవి లతోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వాంకుడోత్ గోపాల్ లు అన్నారు. దీనికి సంబంధించి ఎంపీడీవో జి సురేందర్ ను వివరణ అడగ్గా ఇచ్చిన



వినతి పత్రం ప్రకారం సమగ్ర విచారణ జరిపిస్తామని అనర్హులని తేలితే వారిని జాబితా నుండి తొలగించి అర్హులైన వారికి అవకాశం కల్పిస్తామన్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఎవరికి ఎలాంటి పైకము ఇవ్వద్దని త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు

## భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సులు

- తాసిల్దార్ ఎస్.సంపత్ కుమార్

**కారేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త :**



మండల వ్యాప్తంగా ఆరు రోజుల్లో 2105 రైతులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్నారని తెలుపుతూ భూమి సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు లు నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ సంపత్ కుమార్ ఆర్ ఐ నరసింహారావు లు అన్నారు. సింగరేణి మండలంలోని మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం,భూమి సమస్యల వివరాలను తెలుపుతూ వ్యవసాయదారులు తమ దరఖాస్తులను తాసిల్దార్ ఆర్ ఐ నరసింహారావులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వాస్తవంగా సాగులో ఉన్న భూమి కంటే పాస పుస్తకంలో తక్కువగా నమోదు ఉన్నవారు. సాగులో ఉన్న భూములు నిషేధిత జాబితాలో ఉన్నవారు. క్రమబద్దీకరణ కాని వారు. ఓఆర్సి రాని ఇనాం భూములు పొందిన రైతులు, బెనిఫిట్ ధ్రువపత్రాలు రానివారు సర్వే డివిజన్



సమస్యలు ఉన్నవారు, భూసేకరణ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని తెలిపారు. పాసు పుస్తకంలో ఉన్న సర్వే నంబర్లలో సవరణ, పాసుపుస్తకం లో సర్వేనెంబర్ లేకున్నా,వారసత్వం, భాగం పంపకాలు,సాదా బై నామ కొనుగోలు, పట్టాదారు వివరాలు,పట్టా హక్కుల గురించి లేదా ఇతరులపై ఎలాంటి సందేహాలు ఉన్న వాటిని ఈ సదస్సులో నివృత్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయదారులు మండల పరిధిలో జరిగే భూభారతి సదస్సును రైతులు ఉపయోగించుకొని తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.దరఖాస్తుదారులు అందుబాటులో లేనియెడల వారి దరఖాస్తులను మండల కేంద్రంలో ఈనెల 18వ తారీకు లోపు అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఐ నరసింహారావు, సిబ్బంది చాంద్మియా, కవిత తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## భూ భారతి రైతులకు బృహత్తర కానుక

- కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేంద్ర గౌడ్

**తల్లాడ, జూన్ 10, ప్రభాతవార్త:**



భూ భారతి గ్రామ సభల ద్వారా రైతులకు ఎంతో మేలు జరగనుందని కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేంద్ర గౌడ్ వెల్లడించారు. మంగళవారం రామానుజవరం గ్రామంలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు మేలు చేయడం కోసం ధరణి స్థానంలో భూ భారతి ద్వారా అనేక చట్టాలను రూపొందించిందని వాటిలో తహశీల్దార్ వద్ద న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీఓకు ఫిర్యాదు చేయవచ్చని, ఒక వేళ ఆర్డీఓ దగ్గర కూడా లాభం లేదనుకుంటే జిల్లా కలెక్టర్‌కు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని, అక్కడ కూడా న్యాయం జరగకపోతే ట్రిబ్యునల్‌ను కూడా ఆశ్రయించవచ్చని తెలిపారు. సమస్యలను రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఇంఛార్జి డిటి స్టాలిన్, గిర్దావర్లు యం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, కోలా వెంకటేశ్వరరావు, షేక్ రహీమ్,చిట్టెమ్మ పాల్గొన్నారు.

## టీబీ రహిత సమాజానికి కృషి చేద్దాం

**తల్లాడ, జూన్ 10, ప్రభాతవార్త:**



టిబి వ్యాధిగ్రస్తులకు అండగా ఉండి టీబీ రహిత సమాజానికి కృషి చేయాలని తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రత్నమనోహర్, ఆర్‌బిఎస్‌కె డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తల్లాడ పిహెచ్‌సిలో వారు నిరుపేదలైన ఐదుగురు టిబి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు టిబి వ్యాధి నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జి. భాస్కర్, సూపర్‌వైజర్లు కొత్త పెద్ద పుల్లయ్య, సురేష్, సంజయ్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయ వార్షికోత్సవ వేడుకలు

**కామేపల్లి, జూన్10 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో శ్రీ రామాలయ దేవాలయం మూడోవ వార్షికోత్స వ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి గణపతి బొట్ల మధుసూదన్ శర్మ ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు,అభిషేకా లు నిర్వహించారు.గ్రామంలో ని మహిళలు బోనాలు ఎత్తుకొ ని గ్రామదేవతలైన బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి అమ్మవా రికి నైవేద్యాలు సమర్పించి మొక్కులను చెల్లించుకున్నా రు.అనంతరం రామాలయంలో సీతారాముల కల్యాణం చేశా రు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజ లు నిర్వహించారు.దీంతో గ్రామంలో పండుగ వాతావర ణంతో పాటు ఆధ్యాత్మికత చోటుచేసుకుంది.

# సింగరేణి ఆస్పత్రులలో మందులు కొరతను నివారించండి...

## - డిప్యూటీ సీఎంఓ కే వినతిపత్రం ఇచ్చిన ఏఐటీయూసీ



**సత్తుపల్లి జూన్ 10 ప్రభాతవార్త :**
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగరేణి ఏరియా ఆసుపత్రులలో మందులు కొరత తీవ్రంగా ఉందని, వీటితోపాటు పలు రకాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కొత్తగూడెం సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారావు కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం అందించారు. ఈ దిగువ తెలిపిన అంశాలు పరిష్కరించాలని వినతిపత్రంలో వివరించారు. సింగరేణి కార్మికులు ప్రతికూల వాతావరణం లో గనులలో పనిచేస్తున్న వారికి అనారోగ్యానికి గురవుతూ ఉండటం వల్ల, రిటైర్డ్ అయిన కార్మికులకు(సిపిఆర్ఎంఎస్ స్కీం కింద) వైద్యం అందించాలనే ఒప్పందం. సింగరేణి అన్ని ఏరియా ఆసుపత్రులలో నెలకొకసారి బీపీ షుగర్ గుండె కీళ్ళ నొప్పులు తదితర దీర్ఘకాలిక సమస్యలున్న రిటైర్డ్ కార్మికులు 60 ఏళ్ల వయసు పైన వారు 100 200 కిలోమీటర్ల దూరం వెళ్లి ఇబ్బంది పడాల్సి వస్తుందని కరీంనగర్ వరంగల్ హైదరాబాద్ లాంటి రిఫరల్ హాస్పటల్లో మందులు కేటాయించాలని వినతి పత్రంలో డిమాండ్ చేస్తున్నారు. గతంలో నెలకు ఒకసారి సరిపడా మందులు ఇచ్చే వారిని ఇప్పుడు వారానికి ఒకసారి మందులు ఇస్తున్నారని అదేమని అడిగితే మందులు కొరతఅని అధికారులు అంటున్నారని, ప్రతి ఏరియా ఆసుపత్రిలో మందులు కొరతను నివారించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కొత్తగూడెం ఏరియా ఆసుపత్రి తో పాటు ఇల్లెందు,మందమర్రి, భూపాల్ పల్లి రామకృష్ణాపూర్, గోదావరిఖని, మణుగూరు ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న ఇఎన్టి సర్జన్, జనరల్ సర్జన్, రేడియాలజిస్టు 175 టెక్నికల్ స్టాఫ్ పోస్టులు ఆప్తమాలాజీ ఎక్రేస్ రే పోస్టులు ఖాళీగా ఉన్న అన్ని పూర్తి చేయాలని ఆ వినతి పత్రంలో డిమాండ్ చేస్తున్నారు. వినతిపత్రం అందించిన వారిలో బ్రాంచ్ కార్యదర్శి ఎస్ సుధాకర్, ఉపాధ్యక్షులు ధారా భీమయ్య, సూర్య ప్రకాష్ రావు, నరసింహారావు, భరణి, ఉపేంద్ర చారి, కాగితం వెంకటేశ్వర్లు, డి.నరసింహారావు తదితరులు ఉన్నారు.

# టీపీసీసీ జనరల్ సెక్రటరీగా ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి జూన్ 10 ప్రభాతవార్త :**
సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లో జనరల్ సెక్రెటరీ స్థానం దక్కింది. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ సోమవారం టీపీసీసీలో జనరల్ సెక్రెటరీ పదవిని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందుకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఓవైపు ఎమ్మెల్యేగా ప్రజాప్రతినిధిగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ వస్తున్న, మరోవైపు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి జనరల్ సెక్రెటరీ పదవి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ లో బాధ్యతలు పెంచినందుకు ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున కర్గే, ఏఐసీసీ కార్యదర్శి కేసి వేణుగోపాల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు



రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజనుకు రాష్ట్ర మంత్రివర్యులకు జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నేతలు.... కాంగ్రెస్ ఏఐసిసి ఢిల్లీ అధిష్టానం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ పగ్గాలు ఇచ్చినందుకు ఏఐసీసీ అధిష్టానానికి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు అభిమానులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి వైపు తీసుకెళ్లి నాయకులు,కార్యకర్తలు, అభిమానుల్లో మరింత జోష్ నింపాలని నూతనంగా టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఎన్నికైన ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు.

# భూభారతి లో భూ సమస్యలు పరిస్కారం

## - ఎమ్మెల్యే మట్టా రాగమయి

**పెనుబల్లి, జూన్ 10, ప్రభాతవార్త:**
భూ భారతి చట్టం 2025 ద్వారా ఇక నుండి భూ సమస్యలు వుండవు అని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మంగళవారం మండాలపాడు లో జరిగిన భూభారతి సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ గతం లో భూసమస్యల పరిస్కారం కోసం ఆఫీస్ లు చుట్టూ తిరిగిన మీకు పరిష్కారం లభించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న భూ భారతి చట్టం ద్వారా అనేక సమస్యలు పరిష్కారం దొరుకుతుంది అని తెలిపారు. భూ భారతి చట్టం తీసుకువచ్చిన మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి, పొంగులేటి, తుమ్మల, ఇతర రాష్ట్ర మంత్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ రాజేంద్ర,



తహశీల్దార్ యస్ వి. నారాయణ మూర్తి, ఆర్ఐ భాస్కర్, రెవిన్యూ అధికారులు, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండల, మండలపాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కెనాలకు కేటాయించిన భూములు విడగొట్టండి...

## - తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి భాస్కరరావు

**వేంసూర్, జూన్ 10, ప్రభాతవార్త:**
ఎన్టీఆర్ కెనాల్ కు కేటాయించిన భూములు భూభారతి చట్టం ద్వారా వెంటనే విడగొట్టి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కరరావు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ఎన్టీఆర్ కెనాల్ పేరుతోటి సేకరించిన భూములకు ఆనాడు నష్టపరిహారం చెల్లించినప్పటికీ, అట్టి భూములను సాగు చేసుకుంటూ ప్రభుత్వం ద్వారా రైతుబంధు నిధులు కూడా పొందుతున్నారని సంబంధిత అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని భూములు విడగొట్టే స్వాధీనం చేసుకోవాలని ఆయన



కోరుతున్నారు. గతంలో గ్రామాల్లో పొలాలకు వెళ్లేందుకు దారులు ఉండేవి, ఎన్టీఆర్ కెనాల్ నిర్మాణం కొరకు లింగపాలెం నుండి ఎంసూరు రాళ్లచెరువు వరకు భూములు సేకరించారూ అట్టి నిర్మాణం కోసం భూములకి నష్టపరిహారం కూడా ఇచ్చినప్పటికీ కొంతమంది అధికారులు డిజైన్ మార్పులు చేసి ఇష్టానుసారంగా కాలువ తవ్వారు. సేకరించిన భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించమని పలుమార్లు చెప్పిన అధికారులు పట్టించుకోవడం లేదని ఈ భూభారతి చట్టం ద్వారా అయినా అధికారులు ప్రభుత్వ భూములు, దారులు కలుపుకున్న భూములను గుర్తించి భూములు స్వాధీనం చేసుకోవాలని బొంతు భాస్కర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# నోటిఫికేషన్ ద్వారానే అంగన్‌వాడీ టీచర్‌ని కేటాయిస్తాం: సీడీపీవో

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 10 - ప్రభాతవార్త:**
లక్ష్మీదేవిపల్లి మండలం లోని అని శెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ భర్తీకి నోటిఫికేషన్ ద్వారానే భర్తీ చేయనున్నట్లు సిడిపిఓ లక్ష్మీప్రసన్న తెలిపారు. కొంతమంది అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ కేంద్రంలో పనిచేయడానికి పరస్పరంగా బదిలీలు కోరుతున్నారని ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ నోటిఫికేషన్ ద్వారానే బదిలీ చేస్తామని తెలిపారు. కొంతమంది అంగన్వాడీ టీచర్లు ఆ గ్రామ పెద్దల సమక్షంలో హామీ పత్రాలు ఏదో రాసుకున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ బదిలీ చేస్తారని తెలిపారు.




# సత్తుపల్లిలో సినీ నటుడు బాలకృష్ణ జన్మదిన వేడుకలు..



**సత్తుపల్లి జూన్ 10 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు తనయుడు సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ చైర్మన్ పద్మ విభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా సత్తుపల్లిలో మంగళవారం మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమానులు వల్లభనేని పవన్,నాయుడు వెంకటేశ్వరావు, షేక్ చాంద్ పాషా, అనిల్, రఘు, రామిశెట్టి కృష్ణ తదితరులు హాజరైయ్యారు.

# రాష్ట్రస్థాయి గ్రీన్ ఛాంపియన్ అవార్డు అందుకున్న వేంసూర్ పాఠశాల ఉపాధ్యాయుడు రాంబాబు



**వేంసూర్, జూన్ 10, ప్రభాతవార్త, :**
జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణబోర్డు,హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి గ్రీన్ ఛాంపియన్ పురస్కారం 2025ను అందుకున్న వేంసూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు ఎ.రాంబాబు ను,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించారు.పాఠశాలల విభాగం లో ప్రకటించిన 3 పురస్కారాలలో ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు ప్రథమ స్థానం దక్కింది.గత విద్య సంవత్సరంలో చేపట్టిన వివిధ పర్యావరణ స్నేహపూర్వక కృత్యలను గుర్తించి,ఈ అవార్డుకు ఎంపిక చేశారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 న ఎ.రాంబాబు సనత్ నగర్ లోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని పర్యావరణ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్.నదిమ్,మెంబర్ సెక్రటరీ రవి.గుగులోతు చేతులమీదుగా అందుకున్నారు.జిల్లా నుంచి మన డాక్యుమెంట్ రాష్ట్ర పోటీలకు పంపిన మన జిల్లా సైన్స్ ఆఫీసర్ దుస్సా.జగదీశ్వర్,రాంబాబు ను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లాకు పేరు తెచ్చిన రాంబాబు ను జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా సీఎంవో ఎలగందుల రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బికె.నరసింహారావు అభినందించారు.

## పాలేరు మిషన్ భగీరథ ఇన్ టేక్ వెల్ పరిశీలించిన సెంట్రల్ టీమ్ సభ్యులు

### - నీటిశుద్ధి వివరాలను తెలియజేసిన అధికారులు

కూసుమంచి, జూన్ 10 (ప్రభాతవార్త) :



ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, పాలేరు, జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ ఇన్ టేక్ వెల్, పంపు హౌస్ లను కేంద్ర బృందం మంగళవారం పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ పథకంలో భాగంగా కేంద్రం బృందం ఫైనాన్షియల్ అడ్వైజర్, మినిస్టర్ ఆఫ్ హౌసింగ్ జాయింట్ సెక్రెటరీ సంజిత్ ఆధ్వర్యంలో కొంతమంది కేంద్ర బృందం మూడురోజుల పాటు ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా మొదటి రోజు మంగళవారం మిషన్ భగీరథ పథకాన్ని పరిశీలించేందుకు కూసుమంచి మండలంలో పర్యటించారు. కాగా మొదటిగా పాలేరు గ్రామంలోని మిషన్ భగీరథ ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. పాలేరు జలాశయంను, అక్కడ నుంచి సరఫరా అవుతున్న నీటి లభ్యత వివరాలను ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఇన్ టెక్ వెల్ వివరాలను కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న పంప్ హౌస్ లను కేంద్ర బృందం పరిశీలించారు. పంప్ హైస్ లో నీటి శుద్ధి, వాటర్ సరఫరా, ప్రజలకు అందే తాగునీటి వివరాలను కేంద్ర బృందానికి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ అధికారి సన్యాసయ్య, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పరిషత్ ప్రాంగణంలో శిథిలావస్థలో ఉన్న మంచినీటి ట్యాంక్ కూల్చివేత

తిరుమలాయపాలెం, జూన్10(ప్రభాతవార్త) :



తిరుమలాయపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తిరుమలాయపాలెం గ్రామానికి మంచినీటిని సరఫరా చేసేందుకు సుమారు 45 సంవత్సరాల క్రితం 1,20,000 ల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకును పంచాయతీరాజ్ శాఖ నిర్మించారు సుమారు 43 సంవత్సరాలుగా తిరుమలాయపాలెం ప్రజలకు మంచినీటి అందించింది. ఇప్పుడు ఆ ట్యాంకు శిథిలావస్తకు చేరడంతో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ ఆర్.డబ్ల్యు.యస్. శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మంచినీటి ట్యాంక్ పిల్లర్స్ కి బాంబులు అమర్చి ప్రక్క భవనాలకు ఎలాంటి అవరోధాలు వాటిల్లకుండా కూల్చడం జరిగిందని ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.పి.ఒ. పి.సూర్యనారాయణ, ఆర్.డబ్ల్యు.యస్. ఇంజనీర్ ఖలీల్, పంచాయతీ కార్యదర్శి పి.సుజాత మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

కూసుమంచి, జూన్ 10 (ప్రభాతవార్త) :



మండలవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మండల తహసీల్దార్ రవికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని నేలపట్ల గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఆయన సిబ్బందితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా రెండు టీంలుగా ఏర్పడి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తహసీల్దార్, ఇతర ఆఫీస్ సిబ్బంది కొంతమందితో ఒక టీం, డిప్యూటీ తహసీల్దార్, సిబ్బందితో రెండవ టీంగా ఏర్పడి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేలపట్లలో టీం 1 నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్తులనుంచి 89 దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ తెలిపారు. మల్లాయిగూడెం గ్రామంలో టీ 2 నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 179 మంది రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. ఈ దరఖాస్తులన్నింటినీ సదస్సుల అనంతరం క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, ఆర్ఐలు జ్యోతి, రాము, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఖనిజ సంపాదనను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్

### - అఖిలపక్షం మహా ధర్నాను జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం, జూన్ 10 (ప్రభాతవార్త):




తెలంగాణ చత్తిస్గడ్ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను, మావోయిస్టులను హత మారుస్తున్నారని వెంటనే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని అఖిలపక్షాల పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాదులో జూన్ 14న జరుగు మహాధర్నాను విజయవంతం చేయాలని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ సంపదను బడ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను ఆదివాసులను ఎన్కౌంటర్ చేస్తున్నారని వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు జూన్ 14న హైదరాబాదులో అఖిలపక్షాల పార్టీల ఆధ్వర్యంలో మహాధర్నాను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వ నికి కనువిప్పు కలిగే విధంగా మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి,అప్ప ఉప్పలయ్య, పేరం వెంకటేశ్వర్లు, నాగయ్య, చారి,శ్రీనివాసరెడ్డి,షబ్బీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మమాట.. అంగన్వాడీ బాట

### - వినూత్న కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం

### - అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభించిన సిడిపిఓ

కరకగూడెం, ప్రభాతవార్త:

చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకం.వారు పాఠశాలల్లో చేరే నాటికి అక్షరాలు, అంకెలు నేర్పి ఆటపాటలతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రెండున్నరేళ్లు దాటిన చిన్నారులను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు మంగళవారం నుంచి 17వ తేదీ వరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలోఅమ్మమాట.. అంగన్వాడీ బాటఖి పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఉత్తర్వులు జారీ చేశారు. అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17న సామూహికంగా అక్షరభ్యాసం చేయించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలోనే భాగంగా మండలంలోని సమత్ బట్టుపల్లి అంగన్వాడీ కేంద్రంలో అమ్మమాట అంగన్వాడీ బాట మంగళవారం సీడీపీవో విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజులపాటు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో అమ్మమాటఅంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహిస్తాం.చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు అలవాటు చేసి ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య అందించడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి అంగన్వాడీ టీచర్, ఆయాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.






## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

### - సిపియం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన ధర్నా

నేలకొండపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:




ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సిపియం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు మంగళవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు నిరసన ధర్నా నిర్వహించారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని, ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని వారు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపియం జిలా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపియం కార్యదర్శి కెవి రామిరెడ్డి, సీపీఐ జిల్లా నాయకుడు కర్నాటి భానుప్రసాద్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు పగిడికత్తుల రామదాస్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపియం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ పార్టీల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, మారుతి కొండలరావు, మండదపు మురళీకృష్ణ, పెద్దిరాజు నర్సయ్య, భిక్షం, మారిశెట్టి వెంకటేశ్వరరావు, సైదారావు, సామాల మల్లిఖార్జునరావు, పి.నాగేశ్వరరావు, డి.రామదాసు, దుగ్గి నరసింహారావు, పుల్లయ్య, కట్టెకోల వెంకన్న, అయోధ్య, యలమద్ది లెనిన్, చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు వద్దు..ప్రభుత్వ బడి ముద్దు..

### - జక్కేపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి

కూసుమంచి, జూన్ 10 (ప్రభాతవార్త) :



ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం కన్నా, మన ఊరి ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ కూడా ఉంటుందని, బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని జక్కేపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి కోరారు. మంగళవారం మండలంలోని జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల ఔన్నత్యాన్ని వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, మీ పిల్లల పూర్తి బాధ్యత తీసుకొని చక్కనైన విద్యను అందిస్తామని ప్రతి పిల్లవాడిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివిస్తామని ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడటం జరిగినది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తామని ఆమె తెలిపారు.

# అవి "నీతి" పారుదల

**ఎన్‌జిటి ఆదేశాల ధిక్కరణ**

**సీతమ్మబ్యారేజ్‌లో ఇసుక తవ్వకాలకు పచ్చజెండా**

**జిల్లా కలెక్టర్‌ని బురిడీ కొట్టించారా**

**రూ.వేల కోట్ల అవినీతికి రాజబాట**

**ట్రిబ్యునల్లో పౌరసంఘాల ఫిర్యాదు**

**"ఇసి" అనుమతులు లేకుండా పనులు చేయమన్న అధికారులు**

**మాట తప్పి కాంట్రాక్టర్లకు మినరల్స్ ధారాధత్తం**





**చర్ల-ప్రభాతవార్త**

ప్రతిపాదిత సీతమ్మసాగర్ బ్యారేజ్ ముంపు ప్రాంతంలో రూ.వేల కోట్ల విలువైన ఇసుక తవ్వకాలకు సాక్షాత్తూ జిల్లాకలెక్టర్రే జారీ చేసిన ఉత్తర్వులు ఇప్పుడు వివాదానికి హేతువవుతున్నాయి. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గతంలో ఈ రిజర్వాయర్ నిర్మాణంపై "స్టే" విధించిన విషయం పాఠకులకు విదితమే. నేటికీ ఆ ఉత్తర్వులు అమలులో (ఫోర్స్) ఉన్నాయి. ఎక్కడా వెకెట్ కాలేదు. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్(ఇసి) లేకుండా ఈ మెగా ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతున్నదంటూ ఇదివరకు తెల్లం నరేష్ అనే ఓ గిరిజనుడు చెన్నయ్ బెంచ్‌కి ఫిర్యాదు చేసిన దరిమిలా ఈ ఆర్డర్లు వెలువడ్డాయి. ప్రధానమైన ఇలాంటి క్లియరెన్స్ లేకుండా ఏవిధంగా బహుళార్ధకసాధక ప్రాజెక్ట్‌ని నిర్మిస్తారని, దీనివల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందని కూడా ట్రిబ్యునల్ ఆందోళన వ్యక్తం చేసిన గతాన్ని ప్రభాతవార్త ఇప్పటికి అనేకమార్లు ప్రజలముందుంచిన సంగతీ తెలియంది కాదు. ఐతే ఇప్పుడు ఎదురవుతున్న ప్రశ్నల్లా ఏమంటే., ఈ ముంపు ప్రాంతంలో ఏవిధమైన తవ్వకాలూ చేపట్టమంటూ ఎన్‌జిటి ఒరిజినల్ అప్లికేషన్ నెంబర్: 27/2023 లో తెలంగాణా ఇరిగేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ రజిత్‌కుమార్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఇది 2023 సంవత్సరంలోనే జరిగింది. "ఇసి" అనుమతులు వచ్చేదాకా 1.డికమీషనింగ్ 2.డిమొబలైజేషన్ 3.డిషట్టరింగ్ వంటి పనులు ఆపేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. మరి ఇప్పుడు ఈ మెగా ప్రాజెక్ట్ ముంపులో ఇప్పుడు పూడిక పేరుతో రూ.వేలకోట్ల ఇసుక తవ్వకాలు చేపట్టవచ్చా ? దీనికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ జారీ చేసిన స్టే ఉత్తర్వులు అడ్డుకావా ? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఎందుకంటే 2023 తర్వాత ఇప్పటిదాకా ఇసి క్లియరెన్స్ విషయంలో ఎలాంటి పురోగతీ లేదు. పైగా 632 రోజుల పాటు ఇసి అనుమతులేవీ లేకుండానే బహుళార్ధక సాధక ప్రాజెక్ట్ పనులు చేపట్టిన కారణంగా పర్యావరణానికి విఘాతం కలిగిందని, దాన్ని సరిచేయడానికంటూ ఏకంగా ఎన్‌జిటి ఈమధ్యన తెలంగాణా సర్కార్‌మీద రూ.53.41 కోట్ల పెనాలిటీ విధించిన విషయాన్ని కూడా ప్రభాతవార్త బయటపెట్టింది. ఐతే ఈ డబ్బుని రాష్ట్ర ప్రభుత్వం కట్టబోదని స్వయంగా నీటిపారుదల మంత్రి ఉత్తమే ప్రకటించారు. తాము ఎన్‌జిటి పెనాలిటీ పై అప్పీల్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాంటప్పుడు ఈ జరిమానా సంగతేంటో తేలకుండా కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ వారు అర్జంట్‌గా సీతమ్మ బ్యారేజ్ కి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ ఇచ్చేస్తారా ? సాంకేతికంగా ఇది సాధ్యపడుతుందా. ఓ పక్క పెనాలిటీ అర్డర్ అప్పీల్ పెండింగ్‌లో ఉండటం., అదీ కాక అసలీ జరిమానా విధించిందే "నాశనమైన పర్యావరణ స్థితిగతులను చక్కదిద్దడం కోసమని". ఇక్కడ మనం గమనించాల్సిందేమంటే ఇసి అనుమతులు లేకుండా 2022 ప్రాంతంలో సీతమ్మసాగర్ బ్యారేజ్ పనులు చేయడం ద్వారా పర్యావరణం దెబ్బతిన్నదని ఎన్‌జిటి స్పష్టంగా చెప్పింది. ఈ విషయాన్ని మరచిపోరాదు. కాబట్టి ఉత్తరోత్రా చెప్పేదేమంటే స్టేట్ అప్పీల్ అటోఇటో తేలేదాకా కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇసి క్లియరెన్స్ ఇవ్వదు. అది ఇప్పట్లో జరిగేది కాదు. గతంలో చేసిన పనుల వల్ల పర్యావరణం నాశనమైందంటే జరిమానా విధించడం జరిగింది. కాబట్టి ఈ పరిస్థితులన్నీ ఇలానే కొనసాగుతున్న దశలో మళ్ళీ ఇక్కడ రూ.వేల కోట్ల ఇసుక తవ్వేసి అమ్మేసుకుని వ్యాపారం చేస్తుంటే ఇది పర్యావరణ విఘాతం కాదా అనేది ఇక్కడ ప్రధాన చర్చ. నిజానికి ఎన్‌జిటి స్టే ఉత్తర్వుల్లో ఇరిగేషన్ వారు పార్టీ. అంటే ఆ ఉత్తర్వులకు వారు నేరుగా బైండింగ్. జిల్లా కలెక్టర్ పార్టీ కాదు కాబట్టి ఆయనకు దీంతో సంబంధం ఉండదు. అందుకే ఆయన్ని బురిడీ కొట్టించారా అనే పదాన్ని వాడాల్సి వచ్చింది. ఈ అక్రమ ఇసుక తవ్వకాలకు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులే బాధ్యత వహించాలి. తాజా శ్యాండ్ వ్యవహారానికి సంబంధించి భద్రాద్రి జిల్లా కలెక్టర్ వారు ఇచ్చిన 16.04.2025 నాటి ప్రొసీడింగ్స్‌లో 2 వ రిఫరెన్స్ ఇరిగేషన్ ఇఇ కొత్తగూడెం వారు 06.11.2024 తేదీన, 3-4-5 రిఫరెన్స్‌లు ఇఇ ఇరిగేషన్ (డివిజన్-5) భద్రాద్రి వారు 10.04.2025 తేదీన ఇసుక తవ్వకాలకు గ్రీన్ సిగ్నల్స్ ఇచ్చేశారు. ఎన్‌జిటి స్టే ఆర్డర్ వీరిమీద నేరుగా బైడింగ్ ఉంది. అయినా ఏమాత్రం సంకోచించకుండా అక్రమానికి తెరతీశారు. అందుకనే అవి"నీతి" పారుదల అయింది. కొన్ని పౌరసంఘాలు ఇదే విషయాన్ని మళ్ళీ ఎన్‌జిటి దృష్టికి తీసుకువెళుతున్నట్లు తెలిసింది.

# ఇండస్ట్రియల్ పార్కులో కుంభకోణం

**మొక్కల పేరుతో ఇంజనీరు కాంట్రాక్టర్ లక్షల మింగేశారు**

**ఎండిపోయిన మొక్కలు**

**తూతూ మంత్రంగా పనులు**



**సత్తుపల్లి జూన్ 10 ప్రభాతవార్త**

రాజులు సొమ్ము రాళ్లపాలు అయినట్టు అన్న సామెతగా మెగా ఫుడ్ పార్కు కు ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా 100 కోట్ల రూపాయలు వెచ్చించి వివిధ రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినప్పటికీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రాకపోయేటప్పటికి దేనికోసమైతే ఫుడ్ పార్క్ నిర్మించారో ఆ లక్ష్యం నెరవేరక ఒక్క రూపాయి కూడా దీని ద్వారా ప్రభుత్వానికి ఆదాయం రావట్లే దని ప్రజాస్వామ్యవాదులు ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయలు ఫుడ్ పార్క్ పేరుతో ఖర్చు చేసినప్పటికీ కాంట్రాక్టర్ ఇంజనీర్లకే ఇది పాడి కుండలాగా ఉపయోగపడుతుంది తప్ప ప్రజలకు ఏమి ఉపయోగపడటం లేదని విమర్శలు ఉండగా, మరలా పర్యావరణ పేరుతో ఇండస్ట్రియల్ పార్కులో మొక్కల పేరుతో కాంట్రాక్టర్ ఇంజనీరు కుమ్మక్కై లక్షల రూపాయలు మింగేసారనేది విమర్శలు వస్తున్నాయి. ఈ మొక్కలు నాటి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం దాదాపు 15 లక్షల రూపాయలు కేటాయించినప్పటికీ, దాదాపూ రెండు ఎకరాల్లో 1800 మొక్కలు, సుమారు 600 మీటర్ల పొడవునా సిమెంట్ ఫెన్సింగ్ పోల్లు వేసి ముళ్ళ తీగ వేసి, ఐదు ఇంకుడు గుంటలు తవ్వినందుకు పై నిధులు కేటాయించారు. వాస్తవంగా పైన కేటాయించిన పనులు ఎంత లేదనుకున్నా బయట మార్కెట్లో మూడు లక్షల అంతకుమించి ఒక నాలుగు లక్షలు ఖర్చు అవుతుంది తప్ప మిగతా డబ్బులు ఇంజనీరు కాంట్రాక్టర్ కుమ్మక్కై మింగేసారని ప్రజాస్వామ్యవాదులు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎండిపోయిన మొక్కలు తూతూ మంత్రంగా పనులు.... సత్తుపల్లి మండల కేంద్రానికి దాదాపు పది కిలోమీటర్ల మారుమూల గ్రామంలో ఉన్న ఈ ఇండస్ట్రియల్ పార్క్ లో పర్యావరణ పరిరక్షణ పేరుతో దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలో నిండు వేసవి మే నెలలో నాటిన 1800 మొక్కలు సకానికి సగం నీళ్ల లేక చచ్చిపోయాయి. ముళ్ళ తీగ, సిమెంట్ పోల్స్, ఇంకుడు గుంటలు 5 కట్టాల్సి ఉండగా ఇక్కడ ఒక కుంట మాత్రమే కనిపిస్తుంది. ఈ పనులు తూ తూ మంత్రంగా చేశారే తప్ప నాణ్యమైన క్వాలిటీ లేదని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. వాస్తవంగా ఇక్కడ బోరులేదు మోటర్ లేదు నీటి సదుపాయం లేని ప్రాంతంలో వేసవి మే నెలలో ఈ మొక్కలు నాటితే ఎలా బతుకుతాయని సంబంధిత ఇంజనీరు కాంట్రాక్టర్ తో ఎలా నాటించారని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లక్షలాది రూపాయలు తో ఇక్కడ జరుగుతున్న పనులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు తెలిసి జరుగుతున్నాయా లేక తెలియక జరుగుతున్నాయా అనేది ప్రజల్లో సందిగ్ధంగా ఉంది. మరిన్ని విషయాలు రేపటి సంచికలో ప్రచురించటం జరుగుతుంది.


**విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, కల్లూరు రూరల్

భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, అశ్వాపురం

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364